# విశాలాంధ్ర

వైఎస్ఆర్ కడప జిల్లా | అన్నమయ్య జిల్లా

గురువారం 6, జూన్ 2024 | 8 పేజీలు


## కోడ్ ఉన్నా కౌన్సెలింగ్

**216 మంది స్టాఫ్ నర్సుల కౌన్సెలింగ్‌కు రంగం సిద్ధం**

**విశాలాంధ్ర- కడప:** ప్రాంతీయ వైద్య మరియు ఆరోగ్య శాఖలో కోడ్ నిబంధనలు పక్కన పెట్టినట్టున్నారు . సార్వత్రిక ఎన్నికల కోడ్ అమల్లో ఉన్నా అవేమి పట్టించుకోకుండా కౌన్సిలింగ్ కు వైద్య అధికారులు రంగం సిద్ధం చేశారు . ఎన్నికల కౌంటింగ్ ముగిసినప్పటికీ కొత్త ప్రభుత్వం ఏర్పాటు కావలసింది .ఈ నెల 9న ముఖ్యమంత్రిగా చంద్రబాబు ప్రమాణ స్వీకారం చేయనున్నారు. ఈ ప్రమాణ స్వీకారం కాకముందే కడప ప్రాంతీయ వైద్య మరియు ఆరోగ్య శాఖ కార్యాలయం (ఆర్. డి) కార్యాలయ అధికారి నేతృతంలో గురువారం కడప డిఎంహెచ్ఓ ఆఫీసులో కౌన్సిలింగ్ నిర్వహిస్తు న్నారు. 216 మంది స్టాఫ్ నర్స్ లకు కౌన్సిలింగ్ నిర్వహించేందుకు అవసరమైన చర్యలు చేపట్టడం జరిగింది .దేశ వ్యాప్తంగా కోడ్ అమలులో ఉన్నా దాన్ని పట్టించుకోకుండా కౌన్సిలింగ్ నిర్వహించనుండడం పట్ల పలు రకాల అభిప్రాయాలు వ్యక్తమవుతున్నాయి. ఇలా కౌన్సిలింగ్ నిర్వహించడం నిబంధన విరుద్ధమని కొంద రు ఆరోపిస్తున్నారు. అయినా కూడా కౌన్సిలింగ్ కు అవసరమైన ప్రక్రియ సిద్ధం చేస్తున్నారని సమాచారం.

# నిరంకుశ వైసీపీని చిత్తుగా ఓడించిన ప్రజలు

**మతతత్వ బిజెపిని కట్టడి చేసిన దేశ ప్రజలు- ఇండియా కూటమితో టిడిపి కలిస్తే విభజన హామీలు అమలుకు అవకాశం**

**జిల్లాలో అణచివేత, భూ ఆక్రమణలే మెజారిటీ స్థానాల్లో వైసీపీ ఓటమి: గాలి చంద్ర సిపిఐ జిల్లా కార్యదర్శి**

**విశాలాంధ్ర-కడప రూరల్ :** రాష్ట్రంలో ముఖ్యమంత్రి వైయస్ జగన్మోహన్ రెడ్డి అధికారాన్ని చేపట్టిన నాటినుండి ల్యాండ్, సాండ్, మైన్, వైన్ మాఫియాను పెంచి పోషిస్తూ ప్రభుత్వ ఆదాయాన్ని కొల్లగొట్టి వ్యక్తిగత ఆస్తులు పెంచుకుంటూ, ప్రజలు ప్రజా సమస్యలను పూర్తిగా పక్కకు నెట్టి ప్రశ్నించే అన్ని వర్గాలను అణచివేస్తూ అహంకారపూరితంగా పెత్తందారి మనస్తత్వంతో విర్రవీగిన జగన్ సర్కార్ ను చిత్తుగా ఓడించి ప్రజలు రాజకీయ సమాధి కట్టారని, మతతత్వ బిజెపి సీట్లు తగ్గించి దేశ ప్రజలు కట్టడి చేశారని బుధవారం స్థానిక సిపిఐ కార్యాలయంలో జరిగిన విలేకరుల సమావేశంలో సిపిఐ జిల్లా కార్యదర్శి గాలి చంద్ర తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ జగన్ ప్రభుత్వం అధికారంలోకి వస్తే ప్రజల సమస్యలు పరిష్కరించి, సమగ్ర అభివృద్ధికి కృషి చేస్తారని అధిక సంఖ్యలో అసెంబ్లీ పార్లమెంటు స్థానాలు కట్టబెడితే ఐదు సంవత్సరాల జగన్ పాలనలో రాష్ట్ర ప్రజలకు ఇచ్చిన హామీల అమలులో దాటవేత వైఖరి అవలంబిస్తూ, అధిక మొత్తంలో ప్రజలపై పన్నులు వేసి తిరిగి వారి అకౌంట్లో డబ్బులు వేయడానికి షరతులు పెట్టి కుటుంబంలో ఒకరికి ఎగరగొట్టి ఇబ్బంది పెట్టడమే అభివృద్ధి అంటూ పేటీఎం బ్యాచ్ ద్వారా ప్రచారాన్ని ఊదరగొడుతూ ఇసుక, మద్యం ద్వారా వచ్చే ఆదాయాన్ని గండి కొట్టి వ్యక్తిగత ఆదాయాన్ని పెంచుకుంటూ భూములు, గనులు ఆక్రమించుకొని అమ్ముకొని సొమ్ము చేసుకుంటూ అడ్డు వచ్చిన వారిపై అక్రమ కేసులు బనాయించి, ప్రశ్నించే వారిపై ఉక్కు పాదం మోపుతూ సామాన్యులను దోపిడీ చేసి సంపన్నుల ఊడిగం చేస్తూ, కేంద్ర ప్రభుత్వం నుండి రావలసిన విభజన హామీలు సాధించడంలో ఘోరంగా విఫలమై చేతగాని దద్దమ్మ ముఖ్యమంత్రిగా జగన్ ప్రజా కోర్టులో దోషిగా నిలిచి చిత్తుగా ఓడిపోయారు అన్నారు. అత్యధిక స్థానాలు కైవసం చేసుకున్న టిడిపి కేంద్రంలో బిజెపికి 240 స్థానాలకే పరిమితం కావడం, ఇండియా కూటమి స్థానాలు పెరగడం చంద్రబాబు నితీష్ కుమార్ లాంటి వారి అవసరం ఉన్న నేపథ్యంలో దేశం కోసం, రాష్ట్ర భవిష్యత్తు కోసం ఇండియా కూటమిలో కలవడం ద్వారా చట్టబద్ధంగా రావలసిన హక్కులను అడుగడుగున ఉల్లంఘిస్తూ, రాష్ట్రానికి వ్యతిరేకమైన చర్యలకు పూనుకోవడమే కాకుండా చంద్రబాబును జైల్లో పెట్టించిన బిజెపి కి తగిన బుద్ధి చెప్పినట్లు అవుతుందని అన్నారు. ఇండియా కూటమి అధికారంలోకి రాగానే రాష్ట్రానికి ప్రత్యేక హోదా, రాయలసీమ ఉత్తరాంధ్రకు ప్రత్యేక ప్యాకేజీ, పోలవరం పూర్తికి నిధులు, రాజధాని నిర్మాణం, కడప ఉక్కు ఫ్యాక్టరీ నిర్మాణం తోపాటు దేశ సమైక్యత సమగ్రతకు దోహదపడుతుందన్నారు. జిల్లాలో వైసీపీ ఎమ్మెల్యేలు ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి అండదండలు చూసుకొని విలువైన ప్రభుత్వ వంక వాగు చెరువు రస్త అసైన్డ్ దేవాదాయ ఈనాం వక్ఫ్ భూములను ఆక్రమించి అమ్ముకొని సొమ్ము చేసుకున్నారని అడ్డు వచ్చిన వెనకబడిన వర్గాల వారిని హత్య చేయడానికి కూడా వెనకాడ లేదని వారు ఆపోయారు. వీరి అక్రమాలు దౌర్జన్యాలు సహించలేకనే జిల్లాలో మెజారిటీ లో వైసిపి ఎమ్మెల్యేలను చిత్తుగా ఓడించి తగిన బుద్ధి చెప్పారన్నారు. ప్రస్తుతం ఏర్పడబోయే నూతన ప్రభుత్వం జిల్లాల ఉక్కు పరిశ్రమ, నీటిపారుదల ప్రాజెక్టులు, కడప బుగ్గ వంక సుందరీకరణ పనులు, కడప బెంగళూరు రైల్వే మార్గం, మూతపడ్డ

-2లో

## పర్యావరణ పరిరక్షణ మనందరి బాధ్యత

వైవియు విసి ఆచార్య చింతా సుధాకర్

**విశాలాంధ్ర-కడప వైవీయూ :** రేపటి తరానికి అందమైన ఆరోగ్యకరమైన వాతావరణం అందించాలంటే పర్యావరణ పరిరక్షణ మనందరి బాధ్యతగా భావించాలని యోగి వేమన యూనివర్సిటీ వైస్ చాన్సిలర్ ప్రొఫెసర్ చింతా సుధాకర్ అన్నారు. యోగివేమన విశ్వవిద్యాలయంలో బుధవారం ' ప్రపంచ పర్యవరణ దినోత్సవం' సందర్భంగా పర్యావరణ పరిరక్షణ నినాదాలు గల ప్లకార్డులతో ప్రదర్శన నిర్వహించారు. ముఖ్య అతిధులుగా హాజరైన విశ్వ విద్యాలయ ఉపకులపతి చింతా సుధాకర్, ప్రధానాచార్యులు ఎస్. రఘునాథరెడ్డి విశ్వవిద్యాలయ ప్రాంగణంలో మొక్కలు నాటారు. ఈ సందర్భంగా ఉపకులపతి ఆచార్య సుధాకర్ మాట్లాడుతూ భూమి, నీరు ,గాలి ఉండాలంటే ప్రజల అలవాట్లలో, ఆలోచనల్లో మార్పులు రావాలన్నారు. ప్రపంచవ్యాప్తంగా ల్యాండ్ రిస్టోరేషన్, డెసర్టిఫికేషన్, డ్రాట్ రెసిలెన్స్ అనే మూడు ఉద్దేశాలపై పోరాటాలు, పరిశోధనలు జరుగుతున్నాయని, అవి ఫలవంతం కావాలని ఆకాంక్షించారు. ప్రిన్సిపల్ ఆచార్య రఘునాధ రెడ్డి మాట్లాడుతూ అధిక ఉష్ణోగ్రతలకు గల కారణాలు తాజా పరిశోధనల్లో వెలుగులోకి వస్తాయని

-3లో

## కడపలో టీడీపీ జెండాను ఎగరవేశాం

ఎమ్మెల్యే మాధవిరెడ్డి

**విశాలాంధ్ర-లక్కిరెడ్డిపల్లి:** కడపలో తెలుగుదేశం పార్టీ జెండాను ఎగరవేశామని కడప టిడిపి ఎమ్మెల్యే ఆర్ మాధవి రెడ్డి ,కడప పార్లమెంటు అధ్యక్షుడు ఆర్ శ్రీనివాస రెడ్డి లు పేర్కొన్నారు .ఎన్నికల్లో ఘనవిజయం సాధించిన సందర్భంగా బుధవారం మాజీ మంత్రి ఆర్ రాజగోపాల్ రెడ్డి సమాధి ఘాటు వద్ద ఘనంగా నివాళులర్పించారు. అనంతరం శ్రీ వెంకటేశ్వర స్వామి ఆలయంలో పూజలు

-7లో

## వైసిపి పోరాటాల నుండి పుట్టిన పార్టీ

మాజీ ఉపముఖ్యమంత్రి అంజాద్ బాష

**విశాలాంధ్ర-కడప కార్పొరేషన్ :** వైయస్సార్సీపి పార్టీ పోరాటాల నుండి పుట్టిన పార్టీ అని మళ్లీ ప్రజల పక్షాన పోరాటాలకు సిద్ధమవుతామని మాజీ ఉప ముఖ్యమంత్రి ఎస్ బి అంజద్ భాష అన్నారు. బుధవారం తమ కార్యాలయంలో ఏర్పాటుచేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ. రాజకీయాల్లో గెలుపు ఓటములు సహజమేనని అన్నారు. మా నాయకులు జగన్మోహన్ రెడ్డి కడప నగరాన్ని అన్ని విధాల అభివృద్ధి చెందేందుకు నిధులు కేటాయించారని తెలిపారు. ప్రస్తుతం అధికారంలోకి వచ్చిన నాయకులు అభివృద్ధిని కొనసాగించాలని కోరారు. గతంలో కూడా కడపపై వివక్ష చూపి అభివృద్ధి ఆగిపోయిందని అన్నారు.మా నాయకులు ప్రతి పేదవాడు సంతోషంగా ఉండాలని ప్రతి పేద విద్యార్థి ఉన్నత చదువులు చదువుకోవాలని ఉద్దేశంతో వారి తల్లుల అకౌంట్లో విద్యా దీవన వేయడం జరిగిందన్నారు. చదువుకు పేదరికం అడ్డు కాకూడదు అన్న ఉద్దేశంతో ప్రతి విద్యార్థికి స్కూల్ కిడ్స్ పంపిణీ చేయడం జరిగిందన్నారు. ప్రతి పేద మహిళలకు ఆసరా అందించిన ఘనత మా నాయకుడు

-4లో

## నూతన ప్రభుత్వానికి స్వాగతం

విశాలాంధ్ర-రాయచోటి: అన్నమయ్య జిల్లా రాయచోటి పట్టణంలో స్థానిక డైట్ స్కూల్ ఆవరణం నందు విలేకరుల సమావేశం నిర్వహించడం జరిగింది. ఈ సందర్భంగా ఐఎఫ్ఎస్ జిల్లా సహాయ కార్యదర్శి శెట్టిపల్లి సాయికుమార్ మాట్లాడుతూ నూతన ప్రభుత్వం స్వాగతం పలుకుతూ ఏదైతే రాష్ట్రవ్యాప్తంగా విద్యారంగ సమస్యలను ఏవైతే ఉన్నాయో ఆ సమస్యల పైన పరిష్కరించాలని ఈనెల 12 వ తారీకు నుండి ప్రభుత్వ పాఠశాల పునర్ ప్రారంభం అవుతున్న సందర్భంగా ప్రభుత్వ పాఠశాలలో అసంతృప్తికరంగా మధ్యలో ఆగిపోయిన భవనాలను పూర్తిచేయాలి అదేవిధంగా ప్రభుత్వ పాఠశాలలో చదువుతున్న విద్యార్థులకు పాఠ్యపుస్తకాలు అందరికి అందేలా చర్యలు తీసుకోవాలని 2014 సంవత్సరంలో టిడిపి ప్రభుత్వం అధికారంలో ఉన్నప్పుడు ఇంటర్మీడియట్ కళాశాలలో చదువుతున్న విద్యార్థులకు మధ్యాహ్న భోజన పథకాన్ని అమలు చేయడం జరిగింది గత ప్రభుత్వం పూర్తిగా తీసివేసి పేద విద్యార్థుల పొట్ట కొట్టడం జరిగింది. కావున ఈ ప్రభుత్వం అయినా ఇంటర్మీడియట్ కళాశాల పాఠ్యపుస్తకాలు ఇచ్చి మధ్యాహ్న భోజన పథకం అమలు చేయాలి ఎక్కడైతే ఖాళీగా ఉన్నటువంటి ఉపాధ్యాయ పోస్టులు నాన్ టీచింగ్ పోస్టులు త్వరితగతిన పూర్తి చేసి విద్యార్థులకు అన్ని విధాలుగా ఆదుకోవాలని చెప్పి రాష్ట్ర ప్రభుత్వానికి విజ్ఞప్తి చేస్తున్నాము అన్నారు ఈ కార్యక్రమంలో ఎంఎస్ఎఫ్ రాయచోటి నియోజకవర్గం కార్యదర్శి చెన్నూరు శివతేజ , బాలాజీ నాయక్ పాల్గొన్నారు.

## ఇది ప్రజా విజయం

### తెలుగుదేశం పార్టీ రాష్ట్ర ఉపాధ్యక్షులు వియస్ అమీర్ బాబు

విశాలాంధ్ర-కడప కార్పొరేషన్ : తన వ్యక్తిగత కార్యాలయంలో విలేకరుల సమావేశంలో మాట్లాడుతూ వైసీపీ ప్రభుత్వం అవలంబించిన ప్రజా వ్యతిరేక విధానాలకు నిరసనగా ప్రజలు విసిగి వేసారి పోయి ఈ రాష్ట్రానికి రాజధాని రావాలని, పోలవరాన్ని నిర్మించాలని అంతేకాకుండా నిత్యవసరవరు సరుకుల ధరలను విపరీతంగా పెంచినందుకు ప్రతి విషయంలోనూ జగన్మోహన్ రెడ్డి ప్రభుత్వము పూర్తిగా విఫలం అయినదని ఈఆంధ్రప్రదేశ్లో తిరుగులేని సమర సేనాపతి నారా చంద్రబాబు నాయుడు ప్రజలు నాయకులు కార్యకర్తలు అభిమానులు అందరూ కలసి మళ్లీ తిరిగి ముఖ్యమంత్రిగా చేసినందుకు అలాగే తెలుగుదేశం పార్టీ సార్వత్రిక ఎన్నికలలో ఉమ్మడి అభ్యర్థులను అఖండ మెజార్టీతో గెలిపించి ఆశీర్వదించినందుకు ముఖ్యంగా కడప జిల్లాలోని తెలుగుదేశం పార్టీ కూటమి అభ్యర్థులను అత్యధిక మెజార్టీతో గెలిపించినందుకు ప్రతి ఒక్క తెలుగుదేశం పార్టీ కుటుంబ సభ్యులకూ, కార్యకర్తలకు, తెలుగుదేశం పార్టీ నాయకులకు, అందరికీ పేరుపేరునా ధన్యవాదాలు తెలుపుతున్నారు. ఈ కార్యక్రమంలో కడప నగర ప్రధాన కార్యదర్శి జలతోటి జయకుమార్, ఎన్నారై కువైట్ తెలుగుదేశం పార్టీ వైస్ ప్రెసిడెంట్ రహమతుల్లా , తెలుగు యువత నగర మాజీ అధ్యక్షులు మేకల వెంకటేష్ యాదవ్, రాష్ట్ర ఎస్సీ సెల్ ఆర్గనైజింగ్ సెక్రటరీ కొమ్మల పాటి , రాష్ట్ర మైనార్టీ సెల్ కార్యదర్శి ఖాదర్ భాషా పాల్గొన్నారు.

## చిత్తుగా ఓడించిన ప్రజలు

(మొదటి పేజీ తరువాయి) చెన్నూరు చక్కెర ఫ్యాక్టరీ, ప్రొద్దుటూరు పాలకేంద్రం, కొప్పర్తి పారిశ్రామిక కేంద్రంలో పరిశ్రమల ఏర్పాటు, ఉద్యోగ ఉపాధి అవకాశాల కల్పన, విద్య వైద్యం అందుబాటులోకి తెచ్చి, దళితులు మహిళలు మైనారిటీలకు రక్షణ కల్పించి సమగ్ర అభివృద్ధికి కృషి చేయాలని, వైసిపి భూ అక్రమ కేటాయింపులపై సమగ్ర విచారణ జరిపించి అర్హులైన పేదలకు పంచాలని అందుకు ప్రభుత్వంపై ఒత్తిడి నిరంతరం కొనసాగిస్తామని వారు స్పష్టం చేశారు. ఈ సమావేశంలో సిపిఐ జిల్లా కార్యవర్గ సభ్యులు పి చంద్రశేఖర్, జి వేణుగోపాల్, కేసీ బాదుల్లా పాల్గొన్నారు.

# ప్రజా తీర్పును గౌరవిస్తా

## - మాజీ ఎమ్మెల్యే గడికోట శ్రీకాంత్ రెడ్డి

విశాలాంధ్ర-రాయచోటిటౌన్: ఎన్నికలలో ప్రజ లు ఇచ్చిన తీర్పును గౌరవిస్తానని వైఎస్ఆర్ సిపి రాయచోటి అన్నమయ్య జిల్లా అధ్యక్షుడు గడికోట శ్రీకాంత్ రెడ్డి పేర్కొన్నారు. ఊపిరి ఉన్నత వరకు ప్రజా సేవే లక్ష్యంగా పనిచేస్తానన్నారు. పదిహేను సంవత్స రాలుగా నియోజక వర్గ ప్రజలు తనను చాలా గొప్పగా ఆదరించారన్నారు. ఐదేళ్ల మాత్రమే అధికారంలో ఉన్నామని ,అందులో రెండేళ్ల కరోనా పరిస్థితులు నెలకొన్నాయన్నారు. గడప గడపకు మన ప్రభుత్వం కార్యక్రమంలో నియోజక వర్గంలో ప్రతి ఇంటినీ సందర్శించానని, కరోనా పరిస్థితుల్లోనూ ప్రజలకు తోడుగా ఉన్నానన్నారు.మూడేళ్లలో నా ద్వారా చేయగలిగిన అభివృద్ధిని చేయడం జరిగింద న్నారు.ఐదేళ్లూ ప్రజల మధ్యలోనే వున్నానన్నారు.ఈ ఎన్నికలలోప్రజలు దాదాపుగా 90 వేలకు పైగా ఓట్లు వేసి ఆదరించిన ఓటర్లకు, ప్రజలకు, నాయకులకు, కార్యకర్తలు, ప్రతి ఒక్కరికీ హృదయ పూర్వక కృతజ్ఞతలుతెలియజేస్తున్నానన్నారు. స్వల్ప ఓట్లతో ఓటమి చెందానన్నారు.హంగూ ఆర్భాటాలకు ప్రాధాన్యత లేకుండా, ప్రతి నిమిషమూ ఈ ప్రాంత అభివృద్ధి, ప్రజల శ్రేయస్సే లక్ష్యంగా పనిచేస్తానన్నారు.ప్రజల కెప్పుడూ దగ్గరగానే ఉంటానన్నారు. ప్రజలకు సేవా కార్యక్రమాలు కానీ, ప్రజలకు కష్టం వచ్చిన సమయాలలో తోడుగా నిలుస్తానన్నారు. కొంతమంది అభిమానులు నిరుత్సాహ పడి బాధపడుతున్న విషయాన్ని తాను అర్థం చేసుకోగలగనన్నారు. కానీ మనోధైర్యంతో కూడ కట్టుకుని మనలను నమ్ముకున్న వారికి తోడుగా మనమందర మూ ఉండాలని ఆయన విజ్ఞప్తి చేశారు. ప్రజా స్వామ్యంలో ఎప్పుడూ ప్రజా తీర్పు ను గౌరవించాలని, ప్రజా నిర్ణయాన్ని గౌరవిస్తానని, ఎల్లప్పుడూ ప్రజలకు దగ్గరగా ఉంటానన్నారు. విజయం సాధించిన వారికి మనస్ఫూర్తిగా అభినం దనలు తెలుపుతున్నాన్నని, నియోజక వర్గాన్ని అభివృద్ధి బాటలో నడిపించాలని కోరారు. వైఎస్ఆర్ సిపి అధినేత జగన్ మోహన్ రెడ్డిని కలిసేందుకు ఈ రోజు విజయవాడకు వెలుతున్నానని, వచ్చిన తరువాత నియోజక వర్గ ప్రజలను, నాయకులు, కార్యకర్తలను కలుస్తానన్నా రు.

స్వతహాగా తాను వ్యాపారవేత్తను కాదని, కాంట్రాక్టర్, రియల్ ఎస్టేట్ చేసే వాడిని కాదన్నారు. తనకు తెలిసిందంతా ప్రజా సేవేనన్నారు. ఆఖరి శ్వాస వరకు ప్రజాసేవ చేస్తానని, నమ్ముకున్న పార్టీ శ్రేణులకు ప్రతి అడుగులో తోడుంటానన్నారు. గత పదిహేనళ్లలో ప్రజలు అత్యధిక మెజారిటీతో గెలిపించినప్పుడూ పొంగిపోలే దు, ఇప్పుడు స్వల్ప మెజారిటీతో ఓడినా కృంగిపోన న్నారు. ప్రజల కోసం రాత్రింబవళ్ల పని చేసే ఆరోగ్యాన్ని, అన్ని కష్టాలను భరించే శక్తిని దేవుడు నాకు ఇచ్చాడన్నారు.ప్రజా సేవే లక్ష్యంగా, నియోజక వర్గ అభివృద్దే ధ్యేయంగా ముందుకు సాగుతానని శ్రీకాంత్ రెడ్డి స్పష్టం చేశారు.

## అవినీతి పాలనకు స్వస్తి: జనసేన

విశాలాంధ్ర-సిద్దవటం : అవినీతి,అరాచక పాలనకు ప్రజలు ఓట్ల రూపంలో స్వస్తి పలికారని జనసేన రాష్ట్ర చేనేత వికాస కార్యదర్శి రాటాల రామయ్య అన్నారు.బుధవారం మండలంలోని ఉప్పరపల్లి గ్రామంలో కేక్ కట్ చేసి సంబరాలు జరుపుకున్నారు.ఆయన మాట్లాడుతూ..టిడిపి అధినేత చంద్రబాబు నాయుడు ప్రమాణ స్వీకారంతో ఆంధ్ర రాష్ట్రంలో జన రంజక పాలన ప్రారంభం కానుందున్నారు.వైసిపి దుర్మార్గ పాలనకు చెమరగీతం పలుకుతూ నేడు ఆంధ్ర రాష్ట్ర ప్రజలు

ఫలితాలుఇచ్చారన్నారు.కూటమి నేతలు పాల్గొన్నారు.

## పుట్టా గెలుపుతో మొక్కు తీర్చుకున్న విశ్వనాథపురం గ్రామస్తులు

విశాలాంధ్ర-మైదుకూరు : మైదుకూరు ఎమ్మెల్యేగా పుట్టా సుధాకర్ యాదవ్ ఘన విజయం సాధించడంతో చాపాడు మండలం విశ్వనాథపురం కు చెందిన ఇరగమ్ రెడ్డి కార్తిక్ రెడ్డి సతీమణి అనురాధ ఆధ్వర్యంలో గ్రామస్తులు విశ్వనాథపురం ఆంజనేయ స్వామి దేవాలయంలో 101 టెంకాయలు కొట్టి మొక్కుబడి తీర్చుకున్నారు.తమ గ్రామం లో తెలుగుదేశం పార్టీకి అత్యధిక మెజారిటీ ఓట్లు రావడం, పుట్టా సుధాకర్ యాదవ్ ఎమ్మెల్యేగా గెలవడం సంతోషదాయకమన్నారు. ఈ కార్యక్రమంలో ఉమామహేశ్వర్ రెడ్డి, శివారెడ్డి పవన్ కుమార్ రెడ్డి,సుబ్బారెడ్డి ,గుణవర్ధన్ ,బన్నీ,రామసుబ్బారెడ్డి ,శివప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.

## కోర్టు ప్రాంగణంలో మొక్కలు నాటే కార్యక్రమం

విశాలాంధ్ర- సిద్దవటం : ప్రపంచ పర్యావరణ దినోత్సవం సందర్భంగా బుధవారం మండల కేంద్రమైన సిద్దవటం జూనియర్ సివిల్ జడ్జి కోర్టు ప్రాంగణంలో మొక్కలు నాటారు. ఈ కార్యక్రమంలో కోర్టు సిబ్బంది ఫారెస్ట్ సిబ్బంది పాల్గొన్నారు. ఈ సందర్భంగా బార్ ప్రెసెంట్ అడ్వకేట్ మునిరత్నం మాట్లాడుతూ ప్రపంచ పర్యావరణ దినోత్సవం సందర్భంగా కాలుష్య నివారణకై మొక్కలు నాటడం జరిగిందని ప్రతి ఒక్కరూ ప్రకృతిని ఆదరించాలని అటవీ ప్రాంతంలో ఎవరు కూడా చెట్లను అంతరించకుండా చూసే బాధ్యత అందరి పైన ఉందని ప్రకృతి సహకరించాలన్నా కూడా చెట్లు అవసరమని ప్రతి ఒక్కరు కూడా మొక్కలు నాటాలని ఆయన అన్నారు.

# ఎన్డీఏ శ్రేణుల సంబరాలు

## విజేతలకు శుభాకాంక్షలు

విశాలాంధ్ర-యర్రగుంట్ల : సార్వత్రిక ఎన్నికల్లో కూటమి అభ్యర్థులు విజయం సాధించడంతో తెదేపా, జనసేన, భాజపా నాయకులు, కార్యకర్తలు విజయోత్సవాలు జరుపుకున్నారు. కేకులు కట్ చేసి పరస్పరం మిఠాయిలు తినిపించుకొని సంబరాలు జరుపుకున్నారు. పలువురు ఆలయాల వద్ద కొబ్బరికాయలు సమర్పించి మొక్కులు తీర్చుకున్నారు. దేవగుడి గ్రామానికి వెళ్లి తాజా ఎమ్మెల్యే చదిపిరాళ్ల ఆదినారాయణరెడ్డి, కడప పార్లమెంటు టీడీపీ ఇన్ఛార్జి భూపేష్ రెడ్డిని కలుసుకొని శుభాకాంక్షలు తెలిపారు. అలాగే పలువురు కమలాపురం వెళ్లి ఎమ్మెల్యేగా గెలుపొందిన పుత్తా చైతన్యరెడ్డి, టీడీపీ రాష్ట్ర ఉపాధ్యక్షులు పుత్తా నరసింహారెడ్డిని కలిసి అభినందించారు. ఆయా నేతలను దుశ్శాలువలు, పూలమాలలతో సత్కరించారు. నాయకులకు బొకేలు అందించేందుకు, వారితో కరచాలనం చేసేందుకు పోటీలు పడ్డారు. ఎర్రగుంట్ల ప్రాంతానికి చెందిన కూటమి పార్టీలకు చెందిన నాయకులు, కార్యకర్తలు పెద్ద సంఖ్యలో ఈ కార్యక్రమాలలో పాల్గొన్నారు.

**చంద్రబాబును అవమానించినందుకు వైకాపాకు చెంపదెబ్బ:** అసెంబ్లీలో తెదేపా అధినేత చంద్రబాబునాయుడి సతీమణిని దుర్భాషలాడిన వైకాపా నేతలను రాష్ట్ర ప్రజలు ఈడ్చికొట్టారని తెదేపా శ్రేణులు పేర్కొన్నాయి. బుధవారం వీరు జమ్మలమడుగు, కమలాపురం కూటమి నేతలను కలిసి శుభాకాంక్షలు తెలిపారు. అనంతరం విలేకరులతో మాట్లాడుతూ ముఖ్యమంత్రిగానే సభలోకి అడుగుపెడతానని ప్రతిజ్ఞ చేసి ప్రజల వద్దకు వచ్చిన చంద్రబాబుకు బ్రహ్మరథం పట్టారని గుర్తుకు తెచ్చారు. అప్పట్లో చంద్రబాబుకు జరిగిన అవమానానికి ప్రజలు అండగా నిలిచారని అన్నారు. కల నెరవేరిందని గౌరవ సభకు కళంకం తెచ్చిన వైకాపా నాయకులను ప్రజలకు బయటకు పంపారని గుర్తుచేశారు. ఈ కార్యక్రమంలో కూటమి నేతలు కె.శ్రీనివాసులు రెడ్డి, గోపీ, ఎలకల బయపురెడ్డితో పాటు పలువురు ఉన్నారు.

## అన్ని స్థానాల్లో విజయం ఆనందాన్నిస్తోంది

### జనసేన కోఆర్డినేటర్ దేరంగుల జగదీష్

విశాలాంధ్ర-యర్రగుంట్ల : ముగిసిన సార్వత్రిక ఎన్నికల్లో ఎన్డీఏ కూటమి పక్షాన రాష్ట్రంలో జనసేన పార్టీ అభ్యర్థులుగా పోటీ చేసిన 21 మంది గెలుపొందడం తమకు సంతోషాన్ని కలిగిస్తోందని ముఖ్యంగా పిఠాపురం అసెంబ్లీ స్థానం నుండి పార్టీ అధ్యక్షులు పవన్‌కళ్యాణ్ అత్యధిక మెజారిటీతో విజయం సాధించడం తమకు ఆనందాన్ని కలిగిస్తోందని ఆ పార్టీ జమ్మలమడుగు అసెంబ్లీ నియోజకవర్గ కోఆర్డినేటర్ దేరంగుల జగదీష్ పేర్కొన్నారు. కూటమి అభ్యర్థుల విజయాన్ని కాంక్షిస్తూ స్థానిక పార్టీ కార్యాలయంలో శ్రేణులతో కలిసి పెద్ద ఎత్తున సంబరాలు జరుపుకున్నారు. కేక్ కట్ చేసి మిఠాయిలు పంచుకున్నారు. కూటమి నాయకులు, కార్యకర్తలు, ముఖ్యంగా జనసైనికులు కష్టపడిన కారణంగానే ఇంత పెద్ద విజయం సాధ్యమైందన్నారు. జనసేన పార్టీ నూరుశాతం స్ట్రైక్‌రేటుతో సాధించిన విజయం చిరస్థాయిగా నిలుస్తుందన్నారు. జమ్మలమడుగు నుండి విజయం సాధించిన ఆదినారాయణరెడ్డి, పార్లమెంటు టీడీపీ ఇన్‌చార్జి భూపేష్‌రెడ్డికి జగదీష్ శుభాకాంక్షలు తెలిపారు. ఈ నేతల సారథ్యంలో నియోజకవర్గం అన్ని రంగాల్లో అభివృద్ధి సాధిస్తుందని ఆశాభావం వ్యక్తం చేశారు.

## షర్మిల నేతృత్వంలో పుంజుకోనున్న కాంగ్రెస్

విశాలాంధ్ర-కడప కలెక్టరేట్ : తక్కువ సమయంలో చివరి నిమిషంలో పోటీకి దిగినా, తనదైన ముద్ర వేసిన షర్మిల, ఇది కాంగ్రెస్ కు శుభసూచకమని రాజకీయ విశ్లేషకులూ, మేధావులు అభిప్రాయపడుతున్నారని కడప యువ కాంగ్రెస్ నేత వీ. మధు రెడ్డి అన్నారు. నిన్నటి ఆంధ్ర ప్రదేశ్ ఎన్నికల ఫలితాల్లో వైఎస్ షర్మిల రెడ్డి నాయకత్వంలో ఆంధ్ర ప్రదేశ్ కాంగ్రెస్ మళ్ళీ తనలో జవసత్వాలు నింపుకుని, సమీప భవిష్యత్తులో మరింత శక్తివంతంగా రూపుదిద్దుకుంటుందని సూచనలు స్పష్టంగా కనపడ్డాయి. ఇందులో షర్మిల పాత్ర అమూల్యంగా, అతిముఖ్యంగా కనపడింది. ఈ విషయాలను వివరిస్తూ, కడప యూత్ కాంగ్రెస్ నేత శ్రీ వీ మధు రెడ్డి ఇలా విశ్లేషించారు. రాష్ట్ర విభజన తర్వాత, ఏపీలో రూపురేఖలు కోల్పోయి, ఉనికి కూడ లేని కాంగ్రెస్ లో కొత్త ఉత్సాహం నింపి, అతితక్కువ కాలంలోనే కార్యకర్తలు తిరిగి వారిలో మనోధైర్యం, నమ్మకం తిరిగి పెంపొందించుకోవటంలో షర్మిల తీవ్ర కృషి చేసారు. దీని ఫలితమే కడప పార్లమెంటు పోటీలో, ఓడిపోయినా కూడా దాదాపు 11 శాతం ఓటు షేరు సంపాదించడం. ధనబలానికి, అధికారబలానికి లొంగకుండా ప్రజలు షర్మిల పట్ల, కాంగ్రెస్ పట్ల విశ్వాసాన్ని చూపారు అనడానికి ఇది సూచిక. అటు జగన్ ప్రాబల్యంలోని పులివెందులలో, ఇటు కడప, రెంటిలో కూడా షర్మిల మంచి పోటీ ఇచ్చారు. రాబోయే రోజుల్లో, దేశవ్యాప్తంగా వీస్తున్న కాంగ్రెస్ గాలులకు తోడు, రాష్ట్రంలో కూటమిలో బలమైన ప్రతిపక్షంగా అవతరించడానికి షర్మిల నాయకత్వంలోని కాంగ్రెస్ కు చక్కటి అవకాశం ప్రజలు కల్పిస్తారని తెలియవస్తోంది. ఇది ఖచ్చితంగా భవిష్యత్తులో కాంగ్రెస్ అధికారంలోకి కూడా వచ్చే ఆస్కారం ఉంటుందని మధు రెడ్డి ఆశాభావం వ్యక్తం చేసారు.

## ..మనందరి బాధ్యత

(మొదటి పేజీ తరువాయి) ఆశాభావం వ్యక్తం చేశారు. ఎన్ఎస్ఎస్ కో ఆర్డినేటర్ డా.ఎన్.వి.రామిరెడ్డి మాట్లాడు తూ పర్యావరణం సంరక్షణ మన అందరి బాధ్యతన్నారు. ప్రోగ్రామ్ ఆఫీసర్లు డాక్టర్ ఎస్ పి వెంకటరమణ సీతాకోకచిలుకల ఉద్యానవనంలో అధిక సంఖ్యలో మొక్కలు నాటే కార్యక్రమం చేపడుతామన్నారు. పీవో సహ ఆచార్యులు డా. వెంకటరమణ మాట్లాడుతూ పర్యా వరణంలో జీవవైవిధ్యం పాత్ర ఎంతో ఉందన్నారు. మొక్కలతో పాటు కీటకాలు సంరక్షణ చేయాలని కోరారు. ఈ కార్యక్రమానికి పర్యావరణ విభాగ సహాచార్యు లు డా .టి. చంద్రశేఖర్, డా. శ్రీధరరెడ్డి, పరీక్షల నియంత్రణ అధికారి ప్రొ. ఎస్. ఈశ్వర్ రెడ్డి, వృక్షశాస్త్ర విభాగం అధ్యాపకులు డా. రాజగోపాల్ రెడ్డి, పరిశోధన విద్యార్థులు, వివిధ శాఖల సహాయక సిబ్బంది పాల్గొన్నారు . పరిసరాలలో ఉన్న ప్లాస్టిక్ వ్యర్థాలను తొలగించారు.

# అభివృద్ధి, సంక్షేమమే కూటమి ఎజెండా

### యల్లటూరు శ్రీనివాసరాజు

విశాలాంధ్ర - రాజంపేట: రాష్ట్రంలో సంక్షేమంతో పాటు అభివృద్ధికి బాటలు వేయడమే ఎన్ డి ఏ కూటమి ఎజెండా అని జనసేన పార్టీ రాజంపేట పార్లమెంట్ సమన్వయకర్త యల్లటూరు శ్రీనివాస రాజు తెలియజేశారు. బుధవారం మన్నూరు యల్లమ్మ ఆలయం సమీపంలోని యల్లటూరు భవన్ నందు ఏర్పాటుచేసిన పాత్రికేయుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ ప్రజా వ్యతిరేక ఓటు చీలకూడదన్న లక్ష్యంతో జనసేన అధినేత పవన్ కళ్యాణ్ బీజేపీ, టీడీపీ, జనసేన కూటమికి కృషి చేశారని, కేవలం 21 సీట్లతో ఎన్నికల్లోకి వెళ్లారని, ఆ సమయంలో సొంత పార్టీ నేతలే అధినేతను విమర్శించి నప్పటికీ రాష్ట్రాభివృద్ధి కోసం తలవంచి పవన్ కళ్యాణ్ నేడు విజయవంత మయ్యారని అన్నారు. కూటమి విజయంతో పాటు జనసేన వంద శాతం అన్ని స్థానా లలో అఖండ విజయం సాధించడం రాష్ట్ర చరిత్రలో ప్రప్రథమమని అన్నారు. కూటమి విజయంతో రాక్షస పాలన నుంచి రాష్ట్రానికి విముక్తి లభించిందన్నారు. తమ నాయకుడు పవన్ కళ్యాణ్ అనునిత్యం ప్రజలకు అందుబాటులో ఉంటూ ప్రజా సమస్యల పరిష్కారం కోసం నిలబడతానని బుధవారం పాత్రికేయుల సమావేశంలో పవన్ కళ్యాణ్ తెలియజేయడం ఆయనకు ప్రజల పట్ల ఉన్న చిత్తశుద్ధిని తెలియజేస్తోం దన్నారు. ప్రతి ఎమ్మెల్యే నియోజకవర్గం ప్రజలకు అనుగుణంగా అభివృద్ధిచేయాలని సూచించడం జరిగింది అన్నారు. పార్లమెంట్ సమన్వయకర్తగా రైల్వే కోడూరు కేటాయించిన ఒకే ఒక్క జనసేన స్థానాన్ని అత్యధిక మెజారిటీతో గెలిపించడంలో శక్తి వంచన లేకుండా కృషి చేశానని, రైల్వే కోడూరు గెలుపు గర్వకారణమని అన్నారు. ప్రస్తుతం పార్లమెంటు సమన్వయకర్తగా ఉన్న తాను ముందు రాష్ట్ర రాజకీయాలలో కీలకంగా వ్యవహరిస్తూ పార్టీ సమగ్రాభివృద్ధికి, ప్రజా సమస్యల పరిష్కారానికి కృషి చేస్తానని తెలియజేశారు. అనంతరం కేకు కట్ చేసి విజయోత్సవ సంబరాలు జరుపుకున్నారు. ఈ సందర్భంగా టిడిపి నాయకులు అబూబకర్ తో పాటు మరి కొందరు ముఖ్య నేతలు ఎల్లటూరు శ్రీనివాసరాజును శాలువాతో ఘనంగా సన్మానం నుంచి పుష్పగుచ్ఛం అందజేశారు. ఈ కార్యక్రమంలో మాజీ జెడ్పిటిసి యల్లటూరు శివరామరాజు, సమ్మెట శివప్రసాద్, ఆకుల చలపతి, తిప్పాయపల్లె ప్రశాంత్, సలీం, మున్నా, ఖాజా, షబ్బీర్, తోట సురేష్ తదితరులు పాల్గొన్నారు.

# ప్రజల నమ్మకాన్ని నిలుపుకుంటా

### ఎమ్మెల్యే పుత్తా చైతన్యరెడ్డి

విశాలాంధ్ర-కడప కార్పొరేషన్ : ప్రజల నమ్మకాన్ని నిలుపుకుంటూ కమలాపురం నియోజకవర్గం బుధవారం ఈ సందర్భంగా కడప నగరంలోని పుత్తా ఎస్టేట్‌లోగల తమ కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు. సార్వత్రిక ఎన్నికల్లో టీడీపీ అధినేత చంద్రబాబు, లోకేష్ పై నమ్మకంతో ప్రతిపక్షమే లేని మెజార్టీని ప్రజలు కూటమికి ఇచ్చారన్నారు. 2019లో వైసీపీ ఇచ్చిన హామీలునమ్మి మోసపోయామని ప్రజలు భావించారన్నారు. వాళ్ల నాయకుడే ఓటమిని ఒప్పుకున్నారన్నారు. ఈవీఎంలను ట్యాపరింగ్ చేయాల్సిన అవసరం మాకు లేదన్నారు. అభివృద్ధి విషయంగా కలిసి పని చేస్తామంటే తాము కూడా కలిసి పనిచేయడానికి సిద్ధంగా ఉన్నామన్నారు. వైసీపీ నేతల అవినీతిని బయటకు తీస్తామన్నారు. కమలాపురం ప్రజల చిరకాల వాంఛగా ఉంటున్న రైల్వే బ్రిడ్జిని రాబోవు రోజుల్లో టీడీపీ ప్రభుత్వంలో పూర్తి చేస్తామన్నారు. తమ గెలుపుకు కృషి చేసిన ప్రతి ఒక్కరికీ కృతజ్ఞతలు తెలియజేసుకుంటున్నామని ఆయన వివరించారు.

# జాతీయ కీటక జనిత వ్యాధులపై ప్రజలకు అవగాహన

విశాలాంధ్ర- పోరుమామిళ్ల రూరల్ : ఈ దినము అనగా, 05.06. 2024, తేదీన, సామాజిక ఆరోగ్య కేంద్రము పరిధి పోరుమామిళ్ళ లో, మరియూ వార్డ్ హెల్త్ క్లినిక్ పరిధిల్లో మలేరియా మాసోత్సవాలు నిర్వహించడం జరిగినది, జాతీయ కీటక జనిత వ్యాధులపై వైద్య సిబ్బంది కి ఆశా కార్యకర్తలకు మరియూ గ్రామ ప్రజలకు అవగాహన కార్యక్రమాన్ని టి. నరసింహ రెడ్డి మలేరియా సబ్ యూనిట్ అధికారి పోరుమామిళ్ల, నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమంలో ముఖ్య అతిథులు పోరుమామిళ్ల మేజర్ పంచాయతీ సర్పంచ్, యనమల సుధాకర్ , మెడికల్ ఆఫీసర్, డాక్టర్ సి. సునీల్ కుమార్ ఈటీపీఆర్‌డీ వెంకటసుబ్బయ్య, వారి సిబ్బంది, సచివాలయం సిబ్బంది,స్టాఫ్ నర్సులు, పాల్గొనడం జరిగింది, అంటువ్యాధులు, వ్యక్తి గత పరిశుభ్రత, పరిసరాల పరిశుభ్ర త, దోమలార్వా నియంత్రణ, మలేరియా, ఫైలేరియా, డెంగ్యూ, చికెన్ గున్యా , మెదడువాపు, పచ్చ జ్వరము మొదలగు జబ్బుల గురించి ప్రజలకు అవగాహన కల్పించారు., ప్రజలు దోమల పట్ల తగు జాగ్రత్తలు పాటించాలని, దోమ కాటునుండి రక్షించు కోవడం కోసం దోమ తెరలు వాడాలని ఇంటి పరిసరాలు మరియూ ఇంటి బయట డ్రైనేజీ కాలువలు పరిశుభ్రము గా పెట్టుకోవాలని, నీరు నిల్వ లేకుండా ఎప్పటి కప్పుడు పారె విధముగా ఏర్పాటు చేసుకోవాలని, చెత్త చేదారాలను డ్రైనేజి కాలువల్లో వేయరాదని,మలేరియా సబ్ యూనిట్ అధికారి నరసింహారెడ్డి ఆరోగ్య విద్యద్వారా ప్రజలకు తెలిపారు. వైద్య సిబ్బంది, యమ్ యల్ హెచ్ పీ లు, ఆశా కార్య కర్తలు ప్రతి శుక్రవారం, ఫ్రైడే డ్రై డే, కార్యక్రమం ద్వారా ప్రతి ఇంటికి వెళ్ళి ఫీవర్ సర్వే, దోమ లార్వా సర్వే చేసి లార్వా వున్న తొట్టు, స్లంపులు, ఓవర్ హెడ్ నీటి ట్యాంకులు, నీటి డ్రమ్ములు, బానలు , కుండలు, మొదలగు అన్ని శుభ్రం చేసుకోమని ఒక గంట తర్వాత నీళ్లు పట్టుకోమని, ప్రతి నీటి తొట్లపై మూతలు ఉండేవిధంగా అమర్చు కోవాలని,ప్రజల కు చెప్పాలని నరసింహారెడ్డి కోరారు... డ్రైనేజ్ లలో నీరు నిల్వ లేకుండా చూడమని చెప్పాలి దోమ లార్వా నియంత్ర ణ కు అబేట్ ద్రావణం పిచికారీ చేయాలని సిబ్బందికి తెలిపారు. పరిసరాల పరిశుభ్ర తపట్ల ప్రజలను చై తన్య వంతులను చేయాలని ఆయన అన్నారు, ప్రజల భాగస్వామ్యం తోనే దోమల నియంత్రణ చేయగల మని, ....చలి జ్వరం, తల నొప్పి, ఒళ్ళు నొప్పులు వున్న వారికి రక్తపు పూతలు తీసి ల్యాబ్ కు ప్రతి బుధవారం, ప్రతి శనివారం పంపాలని తెలియ జేశారు. సీ జనల్ వ్యాధుల పట్ల జాగ్రత్తగా ఉండాలని, వర్షాలు పడే సీసన్ మొదలయింది అని, ముఖ్యంగా, బిబి ఈ నెల జూన్ 01- 06 -2024 నుండి 30.06.2024,వరకు మలేరియా మాసోత్సవములు ఊరు ఊరు న, అన్ని గ్రామాలలో నిర్వహించి ప్రజలకు దోమల పట్ల అవగాహన కల్పించి, దోమలను నియంత్రించే విధానలను డెమొనిస్ట్రేషన్ చేసి దోమలు అభివృద్ధి అయ్యే కారణాలు చూపించాలని, ప్రజలను మనము ఎక్కువ చైతన్యవంతులను చేస్తే అంత తొందరగా, ప్రజల భాగ స్వామ్యంతో దోమల ఎదు గుదలను నియంత్రించ వచ్చు అని సబ్ యూనిట్ అధికారి టి. నరసిం హా రెడ్డి వైద్య సిబ్బందిని ఆదేశించారు, ట్రా న్సమిషన్ సీసన్ ముఖ్యముగా జూన్ మాసము నుంచి నవంబర్ మాసము వరకు ఉంటుంది అని, వ్యక్కువ గా వర్షాలు ఈ మాసాల్లోనే పడతాయని, వర్షపు నీరు ఎక్కడ పడితే అక్కడ ఎక్కువగా నిలువ ఉంటాయి కాబట్టి, దోమలు ఎక్కువగా అభిరుద్ధి అయ్యే సమ యం కావున , సిబ్బంది అందరూ, ఆశా కార్యకర్తలు అప్రమత్తంగా వుండాలని, వైద్య సిబ్బందిని, యమ్ యల్ హెచ్ పీ లను ఆశా కా ర్య కర్త లను నరసిం హారెడ్డి ఆదేశించారు. ఆడ అనాఫిలిస్ దోమ,మలేరియా పరాన్న జీవులు కలిగి వున్న దోమ కుట్టినప్పుడు మలేరియా జ్వరం వస్తుంది అని, ఆడ క్యూలెక్సు దోమ,ఇన్ఫెక్టెడ్ పరాన్న జీవులు కలిగివున్న దోమ కుట్టినప్పుడు, ఫైలేరియా జ్వరం బోధకాలు వ్యాధి, మరియూ మెదడు వాపు జ్వరం వస్తుంది అని, ఈ డీస్ ఈజిప్ట్ అనే ఇన్ఫెక్టెడ్ ఆడ దోమ కుట్టితే డెంగ్యూ, చికెన్ గునియా జ్వరం వస్తుంది అని, ప్రజలకు తెలియచేశారు, ఈ కార్యక్రమం లో ప్రజలచేత దోమల నియంత్రణ కోసము ప్రతిజ్ఞ చేయించారు,వైద్య దిబ్బంది, స్టాఫ్ నర్సులు,ఎంఎల్‌హెచ్‌పి సుప్రియ, శ్రీప్రియ, ఏఎన్ఎం రాజేశ్వరి , చామంతి, ఆశా కార్యకర్తలు గ్రామ పెద్దలు, ప్రజలు మహిళలు పాల్గొనడం జరిగింది.

## ఎమ్మెల్యే సుధమ్మకు పలువురి అభినందనలు

**విశాలాంధ్ర-పోరుమామిళ్ల రూరల్ :** రెండవసారి బద్వేల్ నియోజకవర్గ వైసిపి ఎమ్మెల్యే సుధమ్మ గెలిచిన సందర్భంగా పోరుమామిళ్ల మరియు బద్వేలు పార్టీ కార్యాలయం నందు పలు ప్రజా ప్రతినిధులు నాయకులు అభిమానులు కార్యకర్తలు ఎమ్మెల్సీ డిసి గోవింద రెడ్డికి ఎమ్మెల్యే సుధమ్మకి బద్వేల్ యువ నాయకులు దేవసాని ఆదిత్య రెడ్డికి నియోజకవర్గ బూత్ కన్వీనర్ల సమన్వయకర్త రమణా రెడ్డి గార్లకు పూలమాల శాలువాతో సత్కరించి అభినందనలు తెలియజేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే గారు మాట్లాడుతూ తన గెలుపు కోసం అహర్నిశలు కృషి చేసిన గోవింద రెడ్డికి ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. తాను రెండవసారి విజయం సాధించడానికి ప్రజలు చూపిన అభిమానానికి ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు. ప్రజా సమస్యలపై నిరంతరం పోరాడి పరిష్కరిస్తామన్నారు.

## మొక్కుబడి తీర్చుకొన్న సర్పంచ్ సుధాకర్

**విశాలాంధ్ర-పోరుమామిళ్ల రూరల్ :** ఆంధ్రప్రదేశ్ లో జరిగిన అసెంబ్లీ ఎన్నికల్లోఎన్ డి ఏ కూటమి అఖండ విజయం సాధించిన సందర్భంగా పోరుమామిళ్ల మేజర్ పంచాయతీ సర్పంచ్ యనమల సుధాకర్ బుధవారం శ్రీ వెంకటేశ్వర స్వామి ఆలయంలో ఘనంగా పూజలు నిర్వహించారు. స్వామి వారికి నూట ఒక్క టెంకాయలు కొట్టి మొక్కుబడి తీర్చుకున్నారు.విజన్ వున్న సిఎం చంద్రబాబు ఆధ్వర్యంలో రాష్ట్రం ఎంతో అభివృద్ధి చెందుతుందని ఆయనకు వెంకటేశ్వర స్వామి నిండు నూరేళ్ళు ఆయురారోగ్యాలు అందించాలని ప్రార్థించారు. కార్యక్రమంలో లేట్ మిషన్ షరీఫ్, సుబ్బారావు, బాలయ్య, దర్వేష్, అతికారి రాజా తదితరులు పాల్గొన్నారు.

## ముచ్చటగా మూడోసారి బిజెపి ప్రభుత్వం హర్షనీయం

**విశాలాంధ్ర - సుండుపల్లె :** బుధవారం చుండుపల్లిలో బిజెపి మండల అధ్యక్షుడు నాగరాజ ఆధ్వర్యంలో సమావేశం జరిగింది. నరేంద్ర మోడి ఆధ్వర్యంలో కేంద్రంలో వరుసగా మూడవసారి గెలిపించి ప్రభుత్వం ఏర్పాటు చేయడం అలాగే ఇటు రాష్ట్రంలో టిడిపి చంద్రబాబు నాయుడు, అలాగే జనసేన అధ్యక్షులు పవన్ కల్యాణ్, బిజెపి రాష్ట్ర అధ్యక్షురాలు దగ్గపాటి పురందరే స్వరి వీరి ఆధ్వర్యంలో అత్యధిక మెజారిటీ తో ఎన్డీఏ కూటమిని గెలిపించిన మరియు సహకరించిన అటు దేశ మరియు ఇటు రాష్ట్ర ప్రజలకు,కార్యకర్తలు కు,నాయకుల కు అందరికి ధన్యవాదాలు రాజంపేట అసెంబ్లీ కన్వీనర్ రామ జగదీష్ స్వామి తెలిపారు.ఈ కార్యక్రమం కు మండల ప్రధాన కార్యదర్శి వెంకటరమణ నాయుడు, ఉపాధ్యక్షులు రెడ్డయ్య అచారి కిసాన్ మోర్చా అధ్యక్షుడు సుబ్బరామరాజు,సీనియర్ నాయకులు సత్యం నాయుడు తదితరులు పాల్గొన్నారు.

# ఆశా కార్యకర్త ఆత్మహత్యకు కారుకులైన వారిని విధులు నుంచి తొలగించాలి: ఏఐటీయూసీ

**విశాలాంధ్ర - రైల్వేకోడూరు :** అన్నమయ్య జిల్లా రాయచోటి పట్టణంలోని వాల్మీకి వీధి అర్బన్ హెల్త్ సెంటర్ పరిధిలో ఆశా కార్యకర్తగా పనిచేస్తున్న చిట్టెమ్మ వాస్మోల్ తాగి ఆత్మహత్య చేసుకోవడానికి కారకులైన ఎఎన్ఎం ను, మరియు హెల్త్ సూపర్వైజర్ ను విధులు నుంచి తొలగించి న్యాయ విచారణ జరపాలని ఏఐటియుసి అన్నమయ్య జిల్లా కార్యదర్శి ఆశా వర్కర్స్ యూనియన్ జిల్లా ఇన్చార్జి ఎం గంగాధర్ డిమాండ్ చేశారు. బుధవారం స్థానిక యూనియన్ కార్యాలయంలో పాత్రికేయుల సమావేశం ఏర్పాటు చేసి మాట్లాడారు. ఈ సందర్భంగా గంగాధర్ మాట్లాడుతూ గత రెండు నెలలుగా వేధిస్తున్నారని ఆశా కార్యకర్త చిట్టెమ్మ ఏఐటియుసి యూనియన్ దృష్టికి తెచ్చిందన్నారు. చిన్న స్థాయి ఉద్యోగులను మానసి కంగా వేధించడం మానుకోవాల న్నారు. అన్నమయ్య జిల్లాలో ఇలాంటి సంఘటనలు జరుగుతు న్నా కూడా పట్టించుకోకుండా నిర్లక్ష్యంగా జిల్లా వైద్య ఆరోగ్య శాఖ ఘోర వైఫల్యం చెందిందని ఆగ్రహం వ్యక్తం చేశారు. సంబంధిత శాఖ అధికారులు వెంటనే స్పందించి జరిగిన సంఘటనపై న్యాయ విచారణ చేయకపోతే పెద్ద ఎత్తున ఆందోళన కార్యక్రమాలు చేపడతామని హెచ్చరించారు.ఆశా కార్యకర్తల కు ఏఐటియుసి అండగా ఉంటుందన్నారు. తొందరపడి ఆత్మహత్య లకు పాల్పడరాదన్నారు.

# ఏపీ రాజకీయాల్లో సూపర్ స్టార్ కేకే సర్వే

**విశాలాంధ్ర-అట్లూరు :** జరిగిన సార్వత్రిక ఎన్నికల పోలింగ్ మొత్తం ఏడు దశల్లో జరిగాయి. జూన్ 1వ తేదీ సాయంత్రం ఎగ్జిట్ పోల్ వెల్లడయ్యాయి. ఆ క్రమంలో ఏపీ అసెంబ్లీ ఎన్నికల ఫలితాలపై పలు సర్వే సంస్థలు ఎగ్జిట్ పోల్స్ ప్రకటించాయి. అందులో భాగంగా టిడిపి బిజెపి జనసేన కూటమిని గెలుస్తుందని కొన్ని సర్వే సంస్థలు వెల్లడించాయని ప్రముఖ రైల్వే కాంట్రాక్టర్ మంచూరి సూర్యనారాయణ రెడ్డి, మండల సీనియర్ నాయకులు బోవిల్ల. నందగోపాల్ రెడ్డి , అట్లూరు మండలం ఎంపీపీ ఇన్చార్జి పోతిరెడ్డి రెడ్డయ్య,క్రియాశీల నాయకులు అరవ శ్రీనివాసులురెడ్డి లు విశాలాంధ్ర విలేకరితో అన్నారు. మరికొన్ని మాత్రం వైసిపి మళ్ళీ అధికారం చేపడుతుం దంటూ వివిధ సంస్థలు ప్రకటించాయి. అయితే కూటమి సునామీ సృష్టించబోతుందని మాత్రం ఎవరూ ప్రకటించ లేదు కానీ ఒకే సర్వే సంస్థ అది కూడా కేకే సర్వే మాత్రం ఈ ఎన్నికల్లో కూటమి సునామి సృష్టించబోతుందంటూ క్లియర్ కట్ గా ఇంకా చెప్పాలంటే తన ఎగ్జిట్ పోల్ను ఎగ్జాక్ట్ లెక్కించి మరి కేకే సర్వే వెల్లడించింది. దీంతో ఈ ఎన్నికల ఫలితాల్లో కేకే సర్వే చెప్పినట్లు కూటమి 161 స్థానాల్లో ఆధిక్యత కనబరిచింది. దీంతో జాతీయ స్థానిక సర్వేలకు భిన్నంగా సర్వే చేసిన కేకే సర్వే ప్రస్తుతం అందరి దృష్టి ఆకర్షించింది. మరోవైపు మస్తాన్ లాంటివాళ్ళు తమ సర్వే ప్రకారం వరుసగా రెండోసారి ఏపీలో వైసిపి అధికారం చేపట్టనుందని ప్రకటించింది. అంతేకాదు ఆ పార్టీ అభ్యర్థులు ఎక్కడెక్కడ గెలవబోతున్నారు మరి ఎక్కడెక్కడ ఓటమి చదువు చూడబోతున్నారు ఆరా మస్తాన్ స్వయంగా ప్రెస్ మీట్ పెట్టి మరి వివరించారు. కానీ ఈఎన్నికల ఫలితాల్లో ఆయన సర్వే పూర్తి విఫలమైందని ఎన్నికల్లో టిడిపి నేతృత్వంలో ఎన్డీఏ కూటమి భారీ విజయం నమోదు చేస్తుందని ఇటీవల కేకే సర్వే తెలిపింది. మొత్తం 175 అసెంబ్లీ స్థానాల్లో వైసీపీకి కేవలం పద్నాల సీట్లకు మాత్రమే పరిమితం అవుతుందని స్పష్టం చేసిందని చెప్పారు. ఇక టిడిపి పోటీ చేసిన 144 స్థానాల్లో 133 స్థానాలను ఆ పార్టీ గెలవబోతుందని చెప్పింది. ఇక జనసేన ఇరవై ఒక్క స్థానాల్లో బరిలో నింపితే వారంతా విజయం సాధించనున్నారని ప్రకటించింది. అదే బిజెపి పనిలో దింపిన పదిమంది అభ్యర్థుల్లో ఏడుగురు మాత్రమే విజయం సాధిస్తారని కేకే సర్వే స్పష్టం చేసింది. ప్రజలంతా ఆసక్తిగా గమనిస్తున్నారు. ఆ క్రమంలో ఏపీ రాజకీయాల్లో సూపర్ స్టార్ కేకే అని ఓ చర్చ సైతం వాడివేడిగా పొలిటికల్ సర్కిల్ మొదల వుతుందన్నారు.

# ఎన్నికలలో ఫలించిన బత్యాల వ్యూహం



**విశాలాంధ్ర - రైల్వేకోడూరు :** సార్వత్రిక ఎన్నికలలో తెలుగుదేశంపార్టీ రాష్ట్ర కార్యదర్శి మాజీ ఎమ్మెల్సీ బత్యాల చంగల్ రాయులు వేసిన వ్యూహం ఫలించింది. ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు చెప్పిన మాట ప్రకారం నియోజక వర్గంలోని ఐదు మండలాలు రైల్వేకోడూ రు, ఓబులవారిపల్లి, చిట్వేల్, పుల్లంపేట, పెనగలూరు మండలాలలో విస్తృతంగా పర్యటించి కూటమి అభ్యర్థి అరవ శ్రీధర్ విజయానికి తీవ్రంగా కృషి చేశారు. సమిష్టి కృషితో అనూహ్య విజయాన్ని సాధించి పెట్టారు. వైసిపి కంచుకోటని బద్దలు కొట్టి చరిత్ర తిరగరాశారు. బత్యాల రంగ ప్రవేశంతో సునామీ సృష్టించింది. నియోజకవర్గంలో వైసిపి ఊహించన ఫలితా లు తారుమారు అయ్యాయి. భవిష్యత్తు కోసం ముం దుకెళ న్నారు. బత్యాల చంగల్ రాయులు ఆయన అనుచరు లు అభిమానులు నార్జాల హేమరాజ్, బత్తిన ఆనంద్ యాద వ్, పోతురాజు నవీన్, లాల్ భాష, త్యాగ ఫలితమే ప్రజాస్వా మ్య చారిత్రా త్మక విజయాన్ని సాధించారు. ప్రజాస్వామ్య వ్యవస్థలో బత్యాల ప్రజలకు జవాబుదారి తనంతో సేవకులుగా పనిచేస్తు న్నారు. కూటమి అభ్యర్థిని గెలిపించిన నియోజకవర్గ ప్రజలకు బత్యాల శిరస్సు వంచి మనస్పూర్తి గా కృతజ్ఞతలు తెలిపారు. నియోజకవర్గాన్ని అభివృద్ధి చేయడానికి రంగం సిద్ధం చేశారు. నియోజకవర్గంలో కూటమి అభ్యర్థి అరవ శ్రీధర్ ను బత్యాల అత్యధిక మెజారిటీతో గెలిపించి తన సత్తా చాటుకున్నారు.

# ఉపాధి హామీ ఫీల్డ్ అసిస్టెంట్ మృతి

**విశాలాంధ్ర - కమలాపురం :** మండల పరిధిలోని పెద్దచెప్పల్లిలో నివాసం ఉంటున్న ఉపాధి హామీ ఫీల్డ్ అసి స్టెంట్ ఆది భాస్కర్ బుధవా రం సాయంత్రం అనారోగ్యంతో మృతి చెం దినట్లు ఏపీవో అధికారి సారధి తెలిపారు. ఫీల్డ్ అసిస్టెంట్ అనారో గ్యం కారణం వలన కడప రిమ్స్ ఆసుపత్రిలో చికిత్స పొందుతూ మరణించా రన్నారు. ఫీల్డ్ అసిస్టెంట్ భాస్కర్కు భార్య వెంకటలక్ష్మి ఇద్దరు కుమార్తెలు ఇద్దరు కుమారులు ఉన్నారన్నారు. అంత్యక్రియలు నేడు నిర్వ హిస్తున్నారని స్థానిక మండల అధికారిని జ్యోతి రూ. 15000 రూపాయ లు ఆర్థిక సహాయం అంద చేస్తున్నట్లు తెలిపారు. తోటి సిబ్బంది ఆర్థిక సహాయం కూడా చేయనున్నట్లు ఆయన పేర్కొన్నారు.

# మొక్కులు తీర్చుకున్న టీడీపీ నేతలు

**విశాలాంధ్ర - కమలాపురం :** మండల పరిధిలోని నల్లింగాయపల్లి గ్రామ పంచా యతీలో స్థానిక నాయకులు తమ నాయకు డు పుత్త కృష్ణచైతన్య రెడ్డి ఎమ్మెల్యే కాలాగ్ని శమన నాయక పాపదూర అనఘ దత్త స్వామి పీఠం దగ్గర ముక్కుబడి చెల్లించుకు న్న అంతకుముందే ఆలయ సమీపంలో టెంకాయలు కొట్టి తమ మొక్కుబడి తీర్చు కున్నారు. టిడిపి నాయకులు మాట్లాడుతూ రాష్ట్రము లో కూటమి గెలవడంతో నల్లిం గాయ పల్లిలోని శ్రీ కాలాగ్ని శమన నాయక పాపదూర అనఘ దత్త స్వామి పీఠం దగ్గర ముక్కుబడి చెల్లించుకున్న మందా మురళీ కృష్ణయ్య, మల్లారెడ్డి మాజీ ఎంపీటీసీ, బోగా ది మాజీ సర్పంచ్, కడప పార్లమెం టు ఐటిడిపి ప్రధాన కార్యదర్శి బాబా ఫక్రుద్దీన్, రఘునాథ రెడ్డి, చెప్పారు.

## వైసీపీ పోరాటాల నుండి పుట్టిన పార్టీ

(మొదటి పేజీ తరువాయి) జగన్మో హన్ రెడ్డికే దక్కిందన్నారు. డ్వాక్రా అక్క చెల్లెమ్మలకు నాలుగు విడతలుగా మాఫీ చేయడం జరిగిందన్నారు. 2019 లో గతం లో ఏ పార్టీకి ఇవ్వనంత ఆదరణ అభిమా నులను మా కందించి ఆదరించిన ప్రతి ఒక్కరికి కృతజ్ఞతలు తెలుపుకుంటు న్నానని అన్నారు. మళ్లీ ప్రజల్లో వెళ్తాం ప్రజా సమస్యలపై ప్రజల పక్షాన పోరాడు తామని తెలిపారు. వైసిపి కోసం అహర్ని శలు కృషి చేసిన వైసిపి నాయకులకు కార్యక ర్తలకు మహిళా నాయకురాలకు కడప నగర ప్రజ లకు రుణపడి ఉంటానని తెలిపా రు. నేను ఆపదలో ఉన్న ఎంతో మందికి సహాయపడి నానని ఇప్పుడు కూడా నా తలుపు దగ్గరికి వచ్చి ఆశ్రయించిన శత్రువై న సరే వారికి సహాయ సహకారాలు అందిస్తానని తెలిపారు.

## ఎమ్మెల్యే పుత్తా కృష్ణ చైతన్య రెడ్డికి శుభాకాంక్షలు తెలిపిన నాయకులు ప్రముఖులు

విశాలాంధ్ర - కమలాపురం : కమలాపురం నియోజకవర్గం ఎమ్మెల్యే పుత్త కృష్ణ చైతన్య రెడ్డి కి విజయం సాధించడంతో తెలుగుదేశం పార్టీ మండల నాయకులు కాపు నాయకులు పాపిలి శ్రీకాంత్ రాయల్ జనసేన నాయకులు సునీల్ రాయల్ తో పాటు పలు మండలాల నాయకులు ప్రముఖులు శుభాకాంక్షలు తెలిపారు. ఎన్నికైన సందర్భంగా బుధవారం స్థానిక రైల్వే గేట్ సమీపంలోని తెలుగుదేశం పార్టీ కార్యాలయంలో రాష్ట్ర ఉపాధ్యక్షుడు పుత్తా నరసింహారెడ్డి ఎమ్మెల్యే కృష్ణ చైతన్య రెడ్డికి నాయకులు కలిసి శుభాకాంక్షలు తెలిపారు.

## ఉరి వేసుకుని వ్యక్తి ఆత్మహత్య

విశాలాంధ్ర -మదనపల్లి : కుటుంబ సమస్యలతో ఓ వ్యక్తి ఉరివేసుకొని ఆత్మహత్య చేసుకున్న విషాదకర సంఘటన మదనపల్లె మండలంలో జరిగింది. తాలూకా సి ఐ ఎన్ శేఖర్ కథనం మేరకు.. మండలంలోని కోట వారి పల్లె తండాకు చెందిన బి చిన్న రెడ్డప్ప నాయక్ కుమారుడు కృష్ణా నాయక్ (35) ఇంట్లో ఆర్థిక పరిస్థితుల కారణంగా జీవితంపై విరక్తి చెందాడు. భార్య అమ్రూ కూలి పనులకు వెళ్లడంతో తన ఉంటున్న ఇంట్లోనే చీరతో ఉరి వేసుకుని ఆత్మహత్య చేసుకుని మృతి చెందాడు. సాయంత్రం కూలి పనులు చేసుకునే ఇంటికి వచ్చిన భార్య అమ్మ భర్త ఉరివేసుకొని చనిపోవడానికి చూసి కన్నీరు మున్నీరుగా విలపించింది. సమాచారం అందుకున్న పోలీసులు ఘటన స్థలానికి చేరుకుని మృతదేహాన్ని పరిశీలించి పంచి నామా అనంతరం పోస్టుమార్టం కోసం మదనపల్లె జిల్లా ప్రభుత్వాసుపత్రి మార్చురీకి తరలించారు. ఘటనపై కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్టు తెలిపారు.

## స్కూటర్ రెడ్డి ఢీకొని గాయపడ్డ బాలిక మృతి

విశాలాంధ్ర -మదనపల్లి : స్కూటర్ ఢీకొని గాయపడిన బాలిక మృతి చెందినట్లు తాలూకా సీఐ ఎన్ శేఖర్ తెలిపారు. రామ సముద్రం మండలం, ఓబులవారిపల్లెకు చెందిన రోహిత (10) తన కుటుంబ సభ్యులతో కలసి ఈ నెల 3వ తేదీన మదనపల్లె మండలం, బొగ్గిటివారిపల్లిలో ఉన్న మేనత్త ఇంటికి వస్తూ, మార్గమధ్యంలోని పుంగనూరు రోడ్డు 150 మైలు వద్ద ఆటో దిగింది. రోడ్డు దాటుతుండగా వేగంగా వచ్చిన ద్విచక్రవాహనం చిన్నారిని ఢీకొంది. ఈప్రమాదంలో చిన్నారితో పాటు ద్విచక్ర వాహనంలో కర్ణాటక హెబ్బినికి చెందిన గంగారాజు, దామోదర్ గాయపడ్డారు. వీరి ముగ్గుర్ని స్థానికులు మదనపల్లె ప్రభుత్వాసుపత్రికి తరలించారు. వీరిలో చిన్నారి పరిస్థితి విషయంగా ఉండటంతో డాక్టర్లు తిరుపతికి రెఫర్ చేశారు. అక్కడ ప్రైవేటు ఆసుపత్రిలో చికిత్స పొందుతున్న చిన్నారి బుధవారం మృతి చెందింది. దీంతో కుటుంబ సభ్యులు చిన్నారి మృతదేహాన్ని మదనపల్లె జిల్లా ప్రభుత్వాసు పత్రిలోని మార్చురీకి తరలించారు. కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.

## పీలేరు ఎమ్మెల్యే కిషోర్‌కు మంత్రి పదవి...?

విశాలాంధ్ర-పీలేరు : పీలేరు నియోజకవర్గ ఎమ్మెల్యే నల్లారి కిషోర్ కుమార్ రెడ్డికి శాసన సభ్యుడిగా ప్రమాణ స్వీకారం అయిన రోజే నారా చంద్రబాబు నాయుడు కిషోర్ కుమార్ రెడ్డికి మంత్రి పదవి ఇచ్చే అవకాశం కలదు దీంతో ఉమ్మడి ఉమ్మడి చిత్తూరు జిల్లా రాష్ట్రవ్యాప్తంగా పీలేరు ఎమ్మెల్యేగా నల్లారి కిషోర్ కుమార్ రెడ్డికి ప్రత్యేకంగా మంత్రి పదవి దక్కే అవకాశం ఉందని ఇందు నిమిత్తం టిడిపి ముఖ్య శ్రేణులు నాయకులు చర్చంస నియంగా చర్చించుకోవడం ప్రత్యేకతను సంచరించుకుంది.

## పార్టీ విజయానికి కృషి చేసిన ప్రతి ఒక్కరికి ధన్యవాదాలు

విశాలాంధ్ర - కొండాపురం: 4వ తేదిన వెలువడిన ఫలితాలలో వైఎస్సార్ సీపీ పార్టీ తుడుచు కొట్టు కొని పోయి తెలుగు దేశం పార్టీ, జనసేన, బీజేపీ కూటమిలో భాగంగా 164 స్థానాలలో కూటమి విజయం సాధించడంతో టీడీపీ మండల కన్వీనర్ నాగేశ్వర్ రెడ్డి ఆనందం వ్యక్తం చేశారు. ఈ సంధర్భంగా ఆయన మాట్లాడుతూ గత నాలుగు సంవత్సరాల నుండి తెలుగుదేశం పార్టీ, బీజేపీ పార్టీల నాయకులు ఎన్నో ఇబ్బందులు ఎదుర్కొన్నప్పటికి ఎప్పటిక ప్పుడు పార్టీ కార్యక్రమాలను ప్రజల్లోకి తీసుకెళుతూ తెలుగుదేశం పార్టీ ఇంచార్జ్ భూపేష్ రెడ్డి నాయకత్వంలో సమర్ధవంతంగా ప్రతి ఒక్కరూ పనిచేశారని కొనిఆడారు.

కూటమిలో భాగంగా జమ్మలమడుగు నుంచి బీజేపీ అభ్యర్ధిగా ఆదినారాయణ రెడ్డి అభ్యర్ధిగా బరిలో దిగడంతో రెండు నెలలుగా ప్రతి ఒక్క నాయకుడు, కార్యకర్త శ్రమించి పార్టీని విజయ పధంలో నడిపించారన్నారు. ఇందుకు సహకరించిన ప్రతి ఒక్కరికి ధన్యవాదాలు అని ఒక ప్రకటనలో పేర్కొన్నారు. గత ఎన్నికల్లో వైఎస్సార్‌సీపీకి 9వేల పైచిలుకు మెజార్టీ వచ్చినప్పటికి ఈ ఎన్నికల్లో ప్రతి ఒక్కరూ శ్రమించి కూటమి అభ్యర్ధికి 1800మెజార్టీ సాధించినందుకు ప్రతి ఒక్కరికి ధన్యవాదాలు అని అన్నారు. ఈ కార్యక్రమంలో గండ్లూరు శంకర్‌రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## పుట్టాకు టేడీపీ నాయకుల ఘనస్వాగతం

విశాలాంధ్ర-బ్రహ్మంగారి మఠం: మైదుకూరు నియోజక వర్గంలో జరిగిన సార్వత్రిక ఎన్నికలలో ఎన్డీఏ కూటమి అభ్యర్ధి పుట్టా సుధాకర్ యాద వ్ భారీ మెజార్టీతో గెలవడంతో తెలుగు దేశం పార్టీ నాయకులు, కార్యకర్తలు, అభిమానులు ఆయనకు ఘణ స్వాగతం పలికారు. తోట్లపల్లె నుండి భారీగా ఊరేగింపు బాణాసంచారాలతో కార్యకర్తల మధ్య బైక్ ర్యాలీ చేపట్టారు. అనంతరం శ్రీ వీరబ్రహ్మేంద్ర స్వాముల వారి ఆలయాన్ని దర్శించుకున్నారు. ఆయనకు ఆలయ మర్యాదలతో దేవస్థానం యాజమాన్యం ప్రత్యేక స్వాగతం పలికి బ్రహ్మం గారికి ప్రత్యేక పూజలు అభిషేకాలు చేయించి తీర్ధప్రసాదాలు అందించారు. స్థానిక ఐదు రోడ్ల కూడలి నందు కార్యకర్తల మధ్య కేక్ కట్ చేశారు. ఈ సంధర్భంగా ఆయన మాట్లాడుతూ రాష్ట్ర వ్యాప్తంగా వైకాపాను ప్రజలు తిరస్కరించారని, ఆయన చేసిన అవినీతి, అక్రమాలు, భూదందాలు చేయడంతో ప్రజలు వ్యతిరేకించారని అన్నారు. కూటమి సునామి దెబ్బకు వైసీపీకి కనీసం ప్రతిపక్ష హెూదా కూడ లేకుండా ఇళ్లకే పరిమితం చేయడం జరిగిందని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో బి.మఠం టీడీపీ మండల అధ్యక్షులు చెన్నుపల్లె సుబ్బారెడ్డి, సీనియర్ నాయకులు ముడమాల పోలిరెడ్డి, ఎల్లటూరు సాంబశివారెడ్డి, శ్రీయపురెడ్డి శ్రీనివాసుల రెడ్డి, ముద్దుకృష్ణమ నాయుడు, కానాల మల్లికార్జున్ రెడ్డి, భీమా నాయుడు, లగసాని గంగరాజు యాదవ్, మల్లెపల్లె సర్పంచ్ నారాయణ యాదవ్, పోలా శ్రీనివాసులు తదితరులు పాల్గొన్నారు.

## నీతి మార్గం ఖ్యాతికి మూలం

విశాలాంధ్ర-ప్రొద్దుటూరు: స్థానిక రామేశ్వరం బాలబాలికల గ్రంథాలయం ఆధ్వర్యంలో వసంతపేట మున్సిపల్ హైస్కూల్ నందు నిర్వహించిన సమ్మర్ క్యాంప్‌లో బుధవారం 26మంది విధ్యార్ధులు హాజరయ్యారు. ఈ సంధర్భంగా విశ్రాంత వైమానిక దళ అసిస్టెంట్ ఇంజనీర్ వెంకటకొండయ్య, ఉపాధ్యాయురాలు ఎస్.నిర్మల జ్యోతి విధ్యార్ధులతో మాట్లాడుతూ చెట్లు, నదులు, గోవులు ఇతరులకు మేలు చేస్తున్నాయని అదేమార్గంలో మనం అందరికి మేలు చేయాలన్నారు. విద్యా నేర్పాలి విద్యావంతులు కావాలి విద్యావంతుడే రాజుకన్న మిన్న, అపకారిపైన ఉపకారం చేయాలని ఆదే మన సంప్రదాయం అన్నారు. అనంతరం విధ్యార్ధులకు ఖోఖో ఆట శిక్షణ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో గ్రంధాలయ రికార్డు అసిస్టెంట్ ఇబ్రహీంసాహెబ్, హైస్కూల్ సిబ్బంది, రెహ్మాన్ ఖాన్, సారమ్మలు పాల్గొన్నారు.

## పీలేరు ఎమ్మెల్యే కిషోర్ ఇంటా కోలాహలం

విశాలాంధ్ర-పీలేరు:- పీలేరు నియోజకవర్గ శాసనసభ్యులు నల్లారి కిషోర్ కుమార్ రెడ్డి ఇంటా కార్యకర్తల కోలాహలం నెలకొంది. జరిగిన సార్వత్రిక ఎన్నికలలో మంగళవారం రాయచోటిలో ఎన్నికల కౌంటింగ్ సందర్భంగా ప్రతి రౌండ్ లోను ప్రధాన తెలుగుదేశం పార్టీ హవా నడిచింది. ప్రతి రౌండ్ లోను మెజార్టీ పెరుగుతూ పోయింది. ఈ నేపథ్యంలో దాదాపు 26 వేల పైచిలుకు ఓట్లతో నల్లారి కిషోర్ కుమార్ రెడ్డి గెలుపొందారు బుధవారం వేకువ జాము నుంచే కలికిరిలోని నగిరి పల్లెలో పీలేరు ఎమ్మెల్యే కిషోర్ కుమార్ రెడ్డి స్వగృహానికి పీలేరు నియోజకవర్గంలోని అన్ని మండలాల కార్యకర్తలు నల్లారి అభిమానులు ఊహించని అతి పెద్ద సంఖ్యలో పాల్గొని ఆయనకు శుభాకాంక్షలు తెలిపారు ఈ సందర్భంగా పీలేరు ఎమ్మెల్యే నల్లారి కిషోర్ కుమార్ రెడ్డి ప్రతి ఒక్కరికి కరచాలనం చేస్తూ ఆప్యాయంగా పలకరిస్తూ ఈ గెలుపు తనది కాదని మీ అందరిదని,మీ సహాయ సహాకారం మరువలేనిదని కొనియాడారు.పీలేరు నియోజకవర్గ అభివృద్ధి,ప్రజా సమస్యలపై దృష్టి పెట్టి సహాయంగా ఉంటానని అభిమానులకు హామీ ఇచ్చారు.

## గ్రంథాలయం పక్కన భరించలేని దుర్గంధం

విశాలాంధ్ర- పీలేరు : ఉమ్మడి చిత్తూరు జిల్లాలోనే ప్రథమ స్థానంలోనే ఉన్న పీలేరు గ్రంధాలయం మరియు పంచాయతీ కార్యాలయం ప్రక్కనే ఇలా భరించలేని నిత్యం దుర్గంధ భరితంగా ఉండడంతో పాఠకులు మరియు విద్యార్థులు ముక్కు మూసుకుని గ్రంధాలయాన్ని వినియోగించుకోవాల్సిన దుస్తుతి నెలకొంది. పద్మావతి నగర్ లోని ముడువిధులలోని చెత్తను ఈ కార్యాలయాల పక్కనే వేస్తున్నా పట్టించుకునే నాధుడే లేడు వేసవి శిక్షణ శిబిరాలు నిర్వహిస్తున్న గ్రంధాలయం లోకి పిల్లలు రావడానికి కూడా భయపడుతున్నారు.పైగా విష సర్పాలు కూడ సంతరించుచున్నాయి.ఈ విషయంగా పంచాయతీ కార్యదర్శి ,సర్పంచ్ వారి దృష్టికితీసు కెళ్లిన పలు మార్లు తీసుకెళ్లినా తాత్కాలికంగా తొలగించడమే తప్ప శాశ్విత పరిష్కారం చూపడం లేదని విమర్శలు ఉన్నాయి.

## ప్రజలు ఇచ్చిన తీర్పును గౌరవిస్తాం

విశాలాంధ్ర-అట్లూరు: బిజెపి అసెంబ్లీ అభ్యర్థి రోషన్నకు మరియు టిడిపి ఎంపీ అభ్యర్థి బుపేష్ రెడ్డి గార్ల కొరకు కష్టపడ్డ టిడిపి-బిజెపి- జనసేన నాయకులకు కార్యక్తలకు అభిమానులకు పేరు పేరున ధన్యవాదాలు. దేశంలో మరియు రాష్ట్రంలో ఏర్పడుతున్న %చీణాా% ప్రభుత్వలకు నారా చంద్రబాబునాయుడు గారికి ,లోకేష్ గారికి ,పవన్ కళ్యాణ్ గారికి , పురంధేశ్వరి గారికి మరియు కడప జిల్లాలో గెలిసిన వరదరాజుల రెడ్డి,ఆదినారాయణరెడ్డి, పుట్టా సుధాకర్ యాదవ్, మాధవి రెడ్డి, పుత్త చైతన్య రెడ్డి గార్లకు లకు కృతజ్ఞేతలు.బద్వేల్ నియోజ వర్గ అభివృద్ధికి కృషిచేస్తాం మరియు ప్రజలకు అండగా ఉంటామని బద్వేల్ మాజీ ఎమ్మెల్యే విజయమ్మ, జిల్లా బిజెపి అధ్యక్షులు శశిభూషణ్ రెడ్డి, బిజెపి ఎమ్మెల్యే అభ్యర్థి బొజ్జ రోశన్న, యువ నాయకుడు, టిడిపి బద్వేల్ సమన్వయకర్త రితీష్ కుమార్ రెడ్డి తెలిపారు. ఈ కార్యక్రమంలో రంతు,కళాశాల ఏవో సుధాకర్ రెడ్డి, రాష్ట్ర కార్యదర్శి జగదీశ్వర్ రెడ్డి, అమర్నాథ్ రెడ్డి, బెనర్జీ తదితరులు పాల్గొన్నారు.

# ఆశా కార్యకర్త ఆత్మహత్యకు కారకులైన వారిపై చర్యలు..ఏఐటీయూసీ డిమాండ్

**విశాలాంధ్ర-మదనపల్లి :**రాయచోటి పట్టణం లోని వాల్మీకి వీది అర్బన్ హెల్త్ సెంటర్ పరిదిలో ఆశా కార్యకర్తగా పనిచేస్తున్న చిట్టెమ్మ వాస్మోల్ తాగి ఆత్మహత్య చేసుకోవడానికి కారకులైన ఏఎన్ఎమ్, సూపర్ వైజర్ పై జిల్లా ఆరోగ్య శాఖ అధికారులు విచారణ జరిపించి వారిపై శాఖా పరమైన చర్యలు తీసుకోవాలని ఏఐటీయూసీ జిల్లా ప్రధాన కార్యదర్శి సాంబశివ బుధవారం ఒక ప్రకటనలో డిమాండ్ చేశారు.గత రెండు నెలలుగా అర్బన్ హెల్త్ సెంటర్‌లో పనిచేస్తున్న ఏఎన్ఎమ్, సూపర్ వైజర్ తనను వేధిస్తున్నారని ఆశా కార్యకర్త చెప్పడం జరిగిందన్నారు.చిరు స్థాయి ఉద్యోగులపై వేదింపులకు పాల్పడి వారిని మానసికంగా ఇబ్బంది పెట్టడం మానుకోకపోతే ఉద్యమాలు చేపడతామన్నారు.అన్నమయ్య జిల్లాలో ఇలాంటి సంఘటనలు జరుగుతున్నా జిల్లా వైద్య ఆరోగ్య శాఖ అధికారులు వాటిని నివారించడంలో వైఫల్యం చెందుతున్నారన్నారు ఆశా కార్యకర్తలకు ఏఐటీయూసీ ఎర్ర జెండా అండగా ఉంటుందని ఆశాలు సమస్యలు పోరాటం చేయాలన్నారు.తొందరపాటు ఆలోచనలు వల్ల ఆత్మహత్యలకు పాల్పడువద్దని కోరారు

# ఒక్క అడుగు కబ్జా చేసినా తోలు తీస్తా: ఎమ్మెల్యే షాజహాన్

**విశాలాంధ్ర-మదనపల్లె :**మదనపల్లెలో ఒక్క అడుగు కబ్జా చేసిన తోలు తీస్తానని ఎమ్మెల్యే షాజహాన్ భాషా తెలిపారు. బుధవారం అయన తన నివాసంలో మీడియాతో మాట్లాడుతూ.. నియోజకవర్గంలో వైసిపి నేతలు భయానక పరిస్థితులను తీసుకొచ్చారు. ఇకపై వారి ఆటలు సాగనివ్వం. ప్రజలే వారిని సంగణంపేశారు. నియోజకవర్గ అభివృద్ధికి ప్రణాళిక బద్ధంగా ముందుకెళతాను పట్టణంలో గంజాయి, భూ దండాలు, అసాంఘిక కార్యకలాపాలపై ప్రత్యేకదృష్టి సారిస్తా.. మూడు రోజుల్లో అరికట్టెల చర్యలు తీసుకుంటున్న మన్నారు. భూ కబ్జాలకు పాల్పడేవారిని ఎంతటి వారైనా వదిలిపెట్టనని హెచ్చరించారు. పార్టీలకతీతంగా తన దగ్గరికి వచ్చి న్యాయం కోరితే అండగా ఉంటా అన్నారు. ఏడు మంది వైసిపి నేతలు అరాచకాలు సృష్టించారు. ఇకపై అలాంటి సెటిల్మెంట్ నేతల ఆటలు సాగనివ్వనన్నారు. ముక్యంగా గెలిపించిన ప్రతి ఒక్కరికి కృతజ్ఞతలను తెలిపారు.

# ఆదిత్య ఇంజనీరింగ్ కళాశాల ఎన్ఎస్ఎస్ యూనిట్ ఆధ్వర్యంలో ఘనంగా ప్రపంచ పర్యావరణ దినోత్సవం

**విశాలాంధ్ర-మదనపల్లి :**ఆదిత్య ఇంజనీరింగ్ కళాశాల ఎన్ఎస్ఎస్ యూనిట్ ఆధ్వర్యంలో ఘనంగా ప్రపంచ పర్యావరణ దినోత్సవ వేడుకలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో భాగంగా కళాశాలలో మొక్కల నాటారు. తద్వారా కళాశాల డైరెక్టర్ డాక్టర్ ఎస్ రామలింగారెడ్డి మాట్లాడుతూ ప్రస్తుతం పర్యావరణ మార్పులు దృష్టిలో పెట్టుకొని పర్యావరణాన్ని కాపాడుకోవాలని, చెట్లని సంరక్షించడం మరియు నీటిని సంరక్షించడం వంటి పనులు చేపట్టాలని సూచించారు ఈ కార్యక్రమంలో ప్రిన్సిపల్ డాక్టర్ కే సతీష్ బాబు ఎన్ఎస్ఎస్ ప్రోగ్రాం ఆఫీసర్ వై అరుణ్ కుమార్ రెడ్డి విభాగ్యపత్తులు అధ్యాపకులు మరియు విద్యార్థులు పాల్గొన్నారు.

# మిట్స్‌లో ఘనంగా ప్రపంచ పర్యావరణ దినోత్సవం

**విశాలాంధ్ర-మదనపల్లె :** మదనపల్లె ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ టెక్నాలజీ సైన్స్ లో నందు సివిల్ ఇంజనీరింగ్ విభాగము వారు పర్యావరణ పరిరక్షణ దినోత్సవము ను ఘనంగా జరుపుకున్నారు. ఈ కార్యక్రమం లో వైస్ ప్రిన్సిపాల్ డాక్టర్ రామనాథన్ మాట్లాడుతూ ప్రతి సంవత్సరం జూన్ 5 రాగానే ప్రపంచం మొత్తం పర్యావరణం గురించి మాట్లాడుకుంటుంది. గాలి, నీరు, నింగి, నిప్పు, నేల అనే పంచభూతాల వల్లే మానవ మనుగడ సాధ్యమవుతుంది అని, వీటిలో ఏ ఒక్కటి లోపించినా జీవనం అస్తవ్యస్తమవుతుంది అని అన్నారు. భూమిపై అన్ని వనరులూ సక్రమంగా ఉంటేనే మానవ అభివృద్ధి నిజమవుతుంది. కానీ, అంతులేని ఆధిపత్య దాహం భూమండలాన్ని కాలుష్య కాసారంగా మార్చివేస్తోంది అని, ఉపరితలంపై ఉన్న వనరులే కాదు, భూగర్భ జలాలు, ఖనిజ సంపదలను ప్రపంచ దేశాలు విచక్షణారహితంగా వాడుకోవడం వల్ల కాలుష్యం పెరిగి కొన్ని దశాబ్దాలలో సహజ వనరులు అంతరించిపోయే ప్రమాదం ఉందని, ఎంతో మంది నిపుణులు హెచ్చరిస్తున్నారు అని అన్నారు. కార్యక్రమం లో భాగంగా కళాశాల ప్రాంగణం లో మొక్కలు నాటే కార్యక్రమాన్ని ఏర్పాటుచేసినారు. విద్యార్థులు మరియు అధ్యాపకులు ఈ మొక్కలు నాటే కార్యక్రమం లో పాల్గొన్నారు. కార్యక్రమం లో ప్రొఫెసర్ ప్రదీప్ కుమార్, సివిల్ విభాగాధిపతి డాక్టర్ దీపాంకర్ రాయ్ తదితరులు పాల్గొన్నారు.

# ఏపీలో ఎన్‌డిఏ కూటమిని అఖండ మెజారిటీ

## జిల్లా బీసీ సెల్ అధ్యక్షులు పి. సురేంద్ర యాదవ్ కృతజ్ఞతలు

**విశాలాంధ్ర-మదనపల్లి :**అంగళ్ళు తెలుగు దేశంపార్టీ ఆఫిస్ లో ఆంధ్రప్రదేశ్ ప్రజల నుద్దేశించి జిల్లా అధ్యక్షులు పి. సురేంద్ర యాదవ్ ఈరోజు జరిగిన మీడియా సమావేశాన్ని నిర్వహించారు. ఈ సమావేశంలో తెలుగు దేశం పార్టీ అఖండ మెజారిటీ సాధించిన సందర్బంగా టీడీపిని ఆదరించిన ప్రజలకు,ప్రభుత్వోద్యోగస్తులకు ఆయన కృతజ్ఞతలు తెలియచేసారు.ఈ ఐదు సంవత్సరాల్లో జగన్మోహన్ రెడ్డి ప్రభుత్వం చేసిన అక్రమాలకు ప్రజలు సరైన బుద్ది చెప్పారని ఆయన అభిప్రాయపడ్డారు.రాష్ట్రాన్ని అభివృద్ధి బాటలో నడిపించడం ఒక చంద్రబాబు నాయుడువల్లనే సాధ్యమని ప్రజలు గుర్తించారని అన్నారు.ప్రజల నమ్మకానికి అనుగుణం గా పరిపాలన ఉంటుందని ఆయన తెలియచేశారు. ఈ కార్యక్రమంలో తెట్టు ఉపసర్పంచ్ బొగ్గు భాస్కర్,రాజంపేట బీసీ సెల్ అధికార ప్రతినిధి సదాశివా,శాలివాహన అధ్యక్షులు సూరి,మండల ప్రధాన కార్యదర్శి రెడ్డి శేకర్,గ్రామ కమిటీ ఉపాధ్యక్షులు జీవరత్నం,డి ఆర్ వెంకటరమణ రెడ్డి,వెంకట్ రెడ్డి,బాలకృష్ణ రెడ్డి,శంకర్ రెడ్డి,మధుకర్ రెడ్డి,అలంవల్లి తదితరులు పాల్గొన్నారు.

## తల్లి, తండ్రి, గురువు, దైవం ఆశీర్వాదాలు లేక జగన్ ఓటమి..ముకంద స్వామి

**విశాలాంధ్ర-కడప కార్పొరేషన్ :** ఏదైనా రంగంలో విజయం దక్కాలంటే ప్రతీ వ్యక్తికీ తల్లి, తండ్రి, గురువు, దైవం ఆశీర్వాదాల అందినపుడే సాధ్యం కాగలదని ముకుందస్వామి పేర్కొన్నారు. బుధవారం స్థానిక ప్రెస్లబ్లో ఏర్పాటుచేసిన విలేఖరులు సమావేశంలో ఆయన మాట్లాడారు. ఆ మేరకు ఇటీవల జరిగినఎన్నికలలో వైసీపీ అదినేత మాజీ ముఖ్యమంత్రి అయిన జగన్రెడ్డికి ఇటు ఆయన తల్లి ఆశీసులు లేవన్నారు. పైపెచ్చు తండ్రిలాంటి పిన తండ్రి స్వర్గీయ మాజీ ఎంపి వైయస్ వివేకానందారెడ్డి కూడా అనూహ్యంగా మృతి చెందడంతో ఆయన మృతికి న్యాయం జరిపించలేకపోయారనికావున పిన తండ్రి ఆశీస్సులు కూడా అందకపోగా విద్య బోధించిన గురువు ఆశీస్సులు కూడా లేకుండా పోయాయన్నారు. కేంద్రంలో బీజేపీ సర్కార్. రాష్ట్రంలో టీడీపీ కూటమి విజయం వరించాలని ఆకాంక్షిస్తూ కడపలోని రామకృష్ణమఠంలో తాను మెడిటేషన్ (ద్వారం) చేసినట్లు వెల్లడించారు.కాగా అదే తరహాలో దేశ ప్రధానమంత్రి నరేంద్రమోది కూడా ఎన్నికల అనంతరం తదిళనాడు రాష్ట్రంలోని కన్యాకుమారి నందు గల పరమహంస రామకృష్ణ ధ్యానం చేసిన ప్రదేశంలో 48 గంటల పాటు ధ్యానం చేసిన సంగతి తెలిసిందే అన్నారు.

# దేశవ్యాప్తంగా కాంగ్రెస్ విజయాలు

## పట్టణ కాంగ్రెస్ అధ్యక్షులు రెడ్డి భాష

**విశాలాంధ్ర-మదనపల్లి :** సార్వత్రిక ఎన్నికల్లో దేశవ్యాప్తంగా కాంగ్రెస్ అనూహ్య విజయాలు సాధించిందని కాంగ్రెస్ పట్టణ కార్యదర్శి రెడ్డి భాషా తెలిపారు. భారతదేశ ప్రజలు ఓటు ద్వారా పార్టీపై పెట్టుకున్న నమ్మకాన్ని చాటుతూ బిజెపి కు ఘాటైన సమాధానాన్ని ఇచ్చారని ప్రజలు కులమతాలకు అతీతంగా ప్రగతిని ఆశిస్తూ భారతదేశంలో అసమానతలు వివక్షలకు తావు లేకుండా కాంగ్రెస్ ప్రభుత్వం పరిపాలిస్తుందన్న నమ్మకంతో ఉన్నారనిన్నారు. కేరళలోని వాయనాడు, యుపిలోని రాయిబరేలిలో రాహుల్ గాంధీ విజయం సాధించడం ఎంతో సంతోషకరంగా ఉందన్నారు. ఆంధ్ర ప్రదేశ్లో కాంగ్రెస్ ఓటింగ్ శాతం 2024 లో గనినీయంగా పెరిగిందని పేర్కొన్నారు. దేశ ప్రజలు భారత రాజ్యాంగానికి కాపాడుకునే దిశగా కాంగ్రెస్ అభ్యర్థి గెలిపించాలని తెలిపారు ఈ కార్యక్రమంలోషేక్ రెడ్డిసాహెబ్ ఆధ్వర్యంలో మదనపల్లి కాంగ్రెస్ పార్టీ కార్యాలయం లో జరిగిన ఈ కార్యక్రమంలో డాక్టర్ ఎస్కే బాషా, మీనా కుమారి, సమీరుద్దీన్, మహబూబ్ పీర్, ఈశ్వరమ్మ, శరత్ కుమార్ రెడ్డీ, సమీర్, నాగరాజ, అల్లా బక్షు, ఖాసీం, అన్వర్ తదితరులు పాల్గొన్నారు

# పార్టీకి కార్యకర్తలే కొండంత అండ :విజయ్ కుమార్ గౌడ్

**విశాలాంధ్ర-రామసముద్రం:**తెలుగుదేశం పార్టీకి కార్యకర్తలే కొండంత అండ అని రామసముద్రం మండల తెలుగుదేశం పార్టీ అధ్యక్షుడు గౌని వారి విజయ్ కుమార్ గౌడ్ పేర్కొన్నారు రాష్ట్ర వ్యాప్తంగా తెలుగుదేశం పార్టీకి ప్రజలు బ్రహ్మరథం పట్టి భారీ స్థాయిలో ఎమ్మెల్యేలను ప్రజలు గెలిపించారు బుధవారం స్థానిక గుంతల పేట గ్రామంలో మండల పార్టీ అధ్యక్షున్ని గుంతల పేట గ్రామానికి చెందిన తెలుగుదేశం పార్టీ యూత్ సన్మానించారు ఈ సందర్భంగా విజయకుమార్ గౌడ్ మాట్లాడుతూ నాటి నుండి నేటి వరకు తెలుగుదేశం పార్టీకి కార్యకర్తల అండ మరువలేనిదని కొనియాడారు కార్యక్రమంలో జనసేన శివ లోకేష్ తరుణ్ సునీల్ రాజకుమార్ తదితరులు పాల్గొన్నారు.

# పర్యావరణ రక్షణతోనే మానవాళి జీవనం



విశాలాంధ్ర-కడప కలెక్టరేట్ : పర్యావరణాన్ని రక్షించినపుడే భూమిపై మానవాళి జీవనం సాధ్యమవుతుందని భారత జాతీయ కళా సంస్కృతి వారసత్వ పరిరక్షణ సంస్థ (ఇంటాక్) జిల్లా కన్వీనర్ లయన్ కె.చిన్నపరెడ్డి అన్నారు. బుధవారం ప్రపంచ పర్యావరణ దినోత్సవాన్ని పురస్కరించుకుని కడప నగరంలోని పలు స్వచ్ఛంద సంస్థలు ఈ కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించారు. స్థానిక మానస ఇన్ సమావేశ మందిరంలో చిన్నపరెడ్డి ఈ సందర్భంగా పర్యావరణంపై ప్రత్యేకంగా ప్రచురించిన రెండు రకాల బ్రోచర్లను విడుదల చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పర్యావరణ రక్షణ చక్ర భ్రమణ విధానం గురించి అవగాహన కల్పించేందుకు ఈ బ్రోచర్లను రూపొందించామన్నారు. గాలి, జలం, శబ్దం, కలుషితమైతే అడవులు, పశువులు, జంతువులు, పక్షులు, నీరు, భూమి తదితరాలు విషపూరితమై మానవాళికి ముప్పుగా మారుతాయన్నారు. కనుక సంస్థ సభ్యులందరూ వీలైనపుడల్లా మొక్కలు నాటడం అలవాటుగా చేసుకోవాలన్నారు. కార్యక్రమంలో ఇంటాక్ సంస్థ సీనియర్ సభ్యులు లయన్ కె.సంజీవరెడ్డి, న్యాయవాది భారవి, సభ్యులు రాఘవేంద్రవర్మ పాల్గొన్నారు.

## ఎమ్మెల్యేను సత్కరించిన పబ్బతి దేవదాసు

విశాలాంధ్ర-ప్రొద్దుటూరు: ప్రొద్దుటూరు నియోజకవర్గానికి 6వ సారి ఎమ్మెల్యేగా గెలుపొందిన నంద్యాల వరదరాజుల రెడ్డిని కడప జిల్లా టీడీపీ మాజీ ఎస్సీ సెల్ ఆర్గనైజింగ్ సెక్రటరీ పబ్బతి దేవదాసు ఆధ్వర్యంలో రాధానగర్‌లో శాలువా కప్పి ఘణంగా సన్మానించి శుభాకాంక్షలు తెలిపారు. అనంతరం టీడీపీ రాష్ట్ర కార్యదర్శి నంద్యాల కొండారెడ్డిని కలిసి సత్కరించారు. రాష్ట్రంలో విజయకేతనం ఎగురవేసిన చంద్రబాబుకు శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో దళిత సభ్యులు పి.మనోహర్, బి.విజయరాజు, సంజీవకుమార్, కమలమ్మ, ముస్కీన్, జ్యోత్స్న, నిర్మల, శ్రీను, వెంకటసుబ్బయ్య తదితరులు పాల్గొన్నారు.

## ఆది గెలవడంతో సంబరాల్లో పార్టీ శ్రేణులు

విశాలాంధ్ర-కొండాపురం: జమ్మలమడుగు అసెంబ్లీ అభ్యర్థిగా బీజేపీ తరపున పోటీ చేసి అత్యధిక మెజార్టీతో గెలుపొందిన చదిపిరాళ్ల ఆదినారాయణ రెడ్డి గెలవడంతో పాటు రాష్ట్ర వ్యాప్తంగా తెలుగుదేశం పార్టీ అధికారంలోకి రావడంతో తెలుగుదేశం పార్టీ కార్యాలయం నందు పార్టీ అభిమానులు కేక్ కట్ చేసి స్వీట్లు పంపిణీ చేసి శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ సందర్భంగా పార్టీ శ్రేణులు పెద్దఎత్తున సంబరాలు జరుపుకున్నారు. అయిదేళ్ల పడిన కష్టానికి ప్రతిఫలం దక్కిందని భావోద్వేగంతో ఆనందం వ్యక్తం చేశారు. రాష్ట్రాభివృద్ధే ధ్యేయంగా పాలన కొనసాగిస్తారని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో గోరుశెట్టి బాబు, బుజ్జి, సబ్బుల రమణ, శివ, నరసింహారెడ్డి, శ్రీనివాసులు, డీలర్ బాషలు పాల్గొన్నారు.

## డీఎల్‌ను కలిసిన బి.మఠం టీడీపీ నాయకులు

విశాలాంధ్ర-బ్రహ్మంగారి మఠం: మాజీ మంత్రి డీఎల్ రవీంద్రారెడ్డిని బ్రహ్మంగారి మఠం తెలుగుదేశం పార్టీ సీనియర్ నాయకులు తన నివాసంలో మర్యాదపూర్వకంగా కలిసి పుష్పగుచ్ఛం అందించి సన్మానం చేశారు. ఈ సంధర్భంగా డీఎల్ మాట్లాడుతూ రాష్ట్ర వ్యాప్తంగా వైకాపాను ప్రజలు తిరస్కరించారని కూటమి అభ్యర్థులను భారీ మెజార్టీతో గెలిపించడం రాష్ట్ర ప్రజానీకానికి అభినందనీయం అని పుట్టా గెలుపుకు కృషి చేసిన ప్రతి నాయకునికి, కార్యకర్తకు అభినందనీయం అన్నారు. ఈ కార్యక్రమంలో బి.మఠం టీడీపీ సీనియర్ నాయకులు ముడమాల పోలిరెడ్డి, శ్రీయపురెడ్డి శ్రీనివాసుల రెడ్డి, మాజీ విలేకరి రామయ్య, పెంచల్ రెడ్డి, దస్తగిరి నాయుడు, బోలా శ్రీనివాసులు, ఓబుల్‌రెడ్డి, సురేందర్ రెడ్డి, డీఎల్ అభిమానులు తదితరులు పాల్గొన్నారు.

# నిరంకుశ పాలనకే వైసిపి ఘోర ఓటమి : సిపిఐ




విశాలాంధ్ర- రైల్వేకోడూరు : రాష్ట్రంలో జగన్మోహన్ రెడ్డి అవలంబించిన నిరంకుశ పాలనకే వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ ఘోర ఓటమి పాలయిందని ఏఐటియుసి జిల్లా అధ్యక్షులు టి రాధాకృష్ణ, సిపిఐ నియోజకవర్గ కార్యదర్శి జ్యోతి చిన్నయ్య పేర్కొన్నారు.బుధవారం స్థానిక సిపిఐ పార్టీ కార్యాలయంలో నాగేశ్వరరావు అధ్యక్షతన పాత్రికేయుల సమావేశం ఏర్పాటు చేసి మాట్లాడారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ రాష్ట్రంలో కక్ష సాధింపు రాజకీయాలకు పాల్పడి ఘోర ఓటమి పాలయ్యారని విమర్శించారు. అరాచక, దౌర్జన్య పాలనతో రాష్ట్ర ప్రజలు జగన్మోహన్ రెడ్డి మెడలను వంచారన్నారు. ప్రజా సమస్యల పరిష్కారం కోసం శాంతియుతంగా చేపట్టే ఉద్యమాలను పోలీసుల ద్వారా అణిచి వేశారని ఆగ్రహం వ్యక్తం చేశారు. ప్రజాస్వామ్య దేశంలో ప్రతి ఒక్కరికి శాంతియుత ఉద్యమాలు చేయడానికి హక్కు ఉందన్నారు.ఈ హక్కులను కాలరాసే పార్టీలకు పుట్టగతులు ఉండమన్నారు.సుమారు పది లక్షల కోట్ల రూపాయలు అప్పు చేసి రాష్ట్రాన్ని దివాలా తీశారని నిప్పులు చెరిగారు.ప్రజల పైన మోయలేని భారం మోపారన్నారు. ఐదు సంవత్సరాల పరిపాలన కాలంలో అసైన్మెంట్ కమిటీ సమావేశం ఏర్పాటు చేయకుండా అర్హులైన నిరుపేదలకు తీవ్ర అన్యాయం చేశారని తీవ్రంగా విమర్శించారు. భూములన్నీ అధికార పార్టీ వారు దౌర్జన్యంగా ఆక్రమించుకొని పేద దళితులకు అన్యాయం చేశారని విమర్శించారు. పేదల సమస్యల పరిష్కారం కోసం అనేక ఉద్యమాలు చేసిన ప్రయోజనం లేకుండా పోయిందని ఆగ్రహం వ్యక్తం చేశారు ఏ ప్రభుత్వమైనా పేదలకు అన్యాయం చేస్తే తగిన గుణపాఠం తగదని గుర్తించుకోవాలని పాలక ప్రభుత్వాలను హెచ్చరించారు.

# రాజంపేటలో టిడిపి ఓటమి బాధాకరం

విశాలాంధ్ర -రాజంపేట: రాష్ట్రమంతా కూటమి గాలి వీచినప్పటికీ రాజంపేటలో కూటమి టిడిపి అభ్యర్థి సుగవాసి బాలసుబ్రమణ్యం ఓడిపోవడం చాలా బాధాకరమని మాజీ ఎమ్మెల్సీ, తెలుగుదేశం పార్టీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి బత్యాల చంగల్ రాయుడు తెలిపారు. బుధవారం రాజంపేట పట్టణంలోని బత్యాల భవన్ కు విచ్చేసిన సందర్భంగా నియోజకవర్గ వ్యాప్తంగా కూటమిలోని పార్టీ నాయకులు, కార్యకర్తలు, బత్యాల అభిమానులు ఆయన్ను కలిసి రాష్ట్రంలో కూటమి అత్యధిక మెజార్టీతో గెలిచిన సందర్భంగా శుభాకాంక్షలు తెలియజేసి పూలమాలలో శాలువాలతో సత్కరించి, ఆయనకు స్వీట్లు తినిపించారు.ఈ సందర్భంగా బత్యాల మాట్లాడుతూ కూటమి పార్టీలోని నాయకులు, కార్యకర్తలు ఎవ్వరూ కూడా అధైర్య పడవద్దని సుగువాసి ఓడినా కూడా రాజంపేటలోనే ఉండి కార్యకర్తలకు, నాయకులకు అన్నివేళలా అండగా ఉంటారని ధైర్యం చెప్పారు. ఏదైనా పనులు పడితే వెంటనే సుగవాసిని కలిస్తే ఆయన స్పందించి పరిష్కరిస్తారని అన్నారు. ఈ కార్యక్రమంలో నియోజకవర్గ వ్యాప్తంగా కూటమి పార్టీలలోని నాయకులు, కార్యకర్తలు మరియు బత్యాల అభిమానులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

## స్వామి వారికి సమస్త్రనామ భస్మార్చన భస్మహారతి

విశాలాంధ్ర-ప్రొద్దుటూరు: పట్టణంలోని స్థానిక అగస్త్యేశ్వరాలయంలో నేడు అమావాస్య సంధర్భంగా స్వామివారికి ప్రదోష కాల సమయంలో పంచామృత నానావిధ సుగంధ ద్రవ్య రుద్రాభిషేక సహితముగా స్వామివారికి సహస్రనామ భస్మార్చన భస్మహారతి, అమ్మవారికి కుంకు మార్చనలు ఘనంగా జరుగనున్నాయని, కావున భక్తులు పెద్దఎత్తున ఈ కార్యక్రమం లో పాల్గొని స్వామి, అమ్మవార్ల కృపకు పాత్రులు కాగలరు అని ఆలయ ఈఓ అండ్ సహాయ కమీషనర్ శంకర్‌బాలాజి, ఆలయ చైర్మెన్ కొత్తమిద్దె రఘురామిరెడ్డి, పాలకమండలి సభ్యులు తెలిపారు.

## ఘనంగా రుద్రాభిషేకాలు

విశాలాంధ్ర-ప్రొద్దుటూరు: పట్టణంలోని స్థానిక అగస్త్యేశ్వరాలయంలో బుధవారం మాస శివరాత్రి మహా పర్వదినము కనుక తెల్లవారుజామున నుండి స్వామి వారికి రుద్ర అభిషేకములు, అమ్మవారికి కుంకు మార్చనలు ఘనంగా నిర్వహించారు. ఉదయం 6గంటలకు గణపతి నవగ్రహ రుద్ర హోమములు, తదనంతరం సాయంత్రం స్వామివారికి అమ్మవార్లకు అర్జిత కళ్యాణ కార్యక్రమాలు ఘనంగా పూర్తి అయ్యాయి. ఈ కార్యక్రమంలో ఆలయ ఈఓ అండ్ అసిస్టెంట్ కమీషనర్ శంకర్‌బాలాజి, ఆలయ చైర్మెన్ కొత్తమిద్దె రఘురామ్ రెడ్డి, పాలకమండలి సభ్యులు పాల్గొన్నారు.

## ..టీడీపీ జెండా ఎగురవేశాం

(మొదటి పేజీ తరువాయి) నిర్వహించారు. ఈ సందర్భంగా వారు విలేకరులతో మాట్లాడుతూ 20 సంవత్సరాలు తర్వాత కడప నియోజకవర్గంలో తెలుగుదేశం పార్టీ జెండాలు ఎగరవేశామని ఇక నుంచి కడప నియోజకవర్గాన్ని అన్ని విధాలు అభివృద్ధి చేస్తామని వారన్నారు. జగన్ సొంత కడప జిల్లాలో తెలుగుదేశం పార్టీ పెద్దపేట వేసిందని జగన్ ఎంత అహంకారంతో విర్రవిగాడని ప్రజలు ఆయనను ఆణగ తుక్కారని వారన్నారు. ఈ కార్యక్రమంలో రాజంపేట పార్లమెంటు యూత్ ప్రైవేట్ కోపరేటివ్ నవీన్ కుమార్ రెడ్డి, విశ్వనాథరెడ్డి , ఆర్ నాగేందర్ రెడ్డి, మాజీ ఎంపీపీ ఉమాపతి రెడ్డి, వెంకట శివారెడ్డి పాల్గొన్నారు.

## రూపానందరెడ్డికి అనూహ్య అభినందనలు

విశాలాంధ్ర - రైల్వేకోడూరు : సార్వత్రిక ఎన్నికల్లో ఊహించని విజయాన్ని సాధించి పెట్టిన, నియోజకవర్గ చరిత్ర తిరగరాసిన తెలుగుదేశం పార్టీ నియోజకవర్గ ఇన్చార్జి ముక్కారూపానందరెడ్డి ని, ఎమ్మెల్యే అరవ శ్రీధర్ ను ముక్కావారిపల్లిలో కూటమి నాయకులు కార్యకర్తలు అభిమానులు శ్రేయోభిలాషులు మహిళలు పెద్ద ఎత్తున తరలి వచ్చి శాలువా కప్పి పూలమాలవేసి ఘనంగా సన్మానించారు.కేక్ కట్ చేసి అందరికి పంచి పెట్టారు. రూపానందరెడ్డి స్వగృహం, ఆఫీసు అభిమానులతో నిండిపో యింది. వచ్చిన అభిమానులను కార్యకర్తల ను, నాయకులను అదుపు చేయడం రూపానందరెడ్డి అనుచరులకు సాధ్యం కాలేదు.

## నీట్ యూజీ ఫలితాల్లో సత్తా చాటిన రాయచోటి విద్యార్థి

విశాలాంధ్ర-రాయచోటిటౌన్: రాయచోటి పట్టణం బోస్ నగర్ వినాయక వీధి కి చెందిన కొనిపేపల్లి రెడ్డయ్య, చంద్ర కళ దంపతుల కుమారుడైన కే. యోగానంద మంగళవారం విడుదలైన నీట్ ఫలితాల్లో 632 మార్కులు సాధించి ఆల్ ఇండియా స్థాయిలో 46వేల ర్యాంకును సాధించారని తెలియజేశారు. ఇతను ఆరవ తరగతి నుండి పదవ తరగతి వరకు చిత్తూరు జిల్లా వలసపల్లి నవోదయ విద్యాలయంలో చదివి ఇంటర్మీడియట్ విద్యను విజయవాడ నగరంలో ఓ ప్రైవేట్ కళాశాలలో శిక్షణ తీసుకుని మొదటి ప్రయత్నంలోనే ఫలితాన్ని సాధిం చినట్లు వివరించారు. మంచి వైద్యుడిగా పేరు తెచ్చుకుని పేదలకు సేవ చేయడమే తన లక్ష్యమని వివరించారు. ఈ సందర్భంగా బంధుమిత్రులు స్నేహితులు శుభాకాంక్షలు తెలియజేశారు.

## నీట్‌లో జాతీయస్థాయిలో సత్తా చాటిన విద్యార్థి

విశాలాంధ్ర-రాయచోటిటౌన్: రాయచోటి పట్టణంలోని పశుసంవర్ధన శాఖలో సహాయ సంచాలకులుగా పనిచేస్తున్న లోకేష్ కుమారుడు వల్లంకొండు ఓం సాయి తరుణ్ 695 మార్కులతో ఆల్ ఇండియా లో 3127 ర్యాంకు సాధించి నట్లు లోకేష్ తెలిపారు. అంతేకాకుండా తెలం గాణలో ఈసెట్లో 23వ ర్యాంకు సాధించిన ఆయన తెలిపా రు. బంధుమిత్రులు స్నేహితులు శుభాకాంక్షలు తెలియజేశారు.

## న్యాయం చేయండి

విశాలాంధ్ర-కడప రూరల్ : ఆజాద్ నగర్‌లో పుల్లయ్య ఓబులమ్మ అనే దంపతులు తమ స్థలమును ఐదు లక్షల 5 వేలకు అశ్వపున్ వైఫ్ ఆఫ్ బషీర్ అహ్మద్ దంపతులకు అమ్మారు. బషీరహమ లక్ష రూపాయలు పెట్టి టీ బంకు రూము కట్టించుకున్నాడు. సర్పంచ్ మహేశ్వర్ రెడ్డి మాకు పిలిపించి నాకు లక్ష రూపాయలు ఇవ్వండి లేకపోతే స్కూల్ పక్కన స్థలం కొన్నారని జెసిబి తో కొట్టిస్తాను అన్నాడు మా భర్తకు హార్ట్ ఎటాక్ వచ్చి అరుణాచలంలో స్టంట్ వేయించు కుందాము మా దగ్గర డబ్బులు లేవు అసలు మేము కొన్నాము మేము డబ్బులు ఎందుకు ఇవ్వాలి అన్నాం కానీ అతను మాకు వది లిపెట్టడం లేదు. మేము సిపిఐ నాయకురాలు బషీరునిసా తో చెప్పుకున్నాం సర్పంచ్‌తో మాట్లాడారు. సర్పంచ్ కొలతలు వేసి ఇస్తాము స్కూల్ పక్కన ఎంత ఉందో అని అన్నారు. చాలా సార్లు సర్పంచ్‌కి ఫోన్ చేశారు కానీ ఇప్పుడు నాకు పని ఉంది అంటూ దాటవేశా రు. ఈరోజు టిడిపి వచ్చిందని సంబరాలు చేసుకుంటు న్నామని జెసిబి తెచ్చి మా స్థానం అంతా మతాష్ చేశారు. మేము పేదవాళ్లం టిడిపి వచ్చిందని దౌర్జన్యం చేయడం మంచిది కాదు మాకు చెప్పా చేయకుండా మేము ఎన్నిసార్లు అడిగినా కూడా మళ్లీ చెప్తాను మళ్లీ చెప్తానని ఈ విధంగా మాకు నష్టపరచడం సర్పంచ్‌కి మంచిది కాదు. ఈ విష యంపై మాకు న్యాయం చేయవలసిందిగా కోరుతున్నాం.

## విజ్ఞానం-వినోదం !



విశాలాంధ్ర-యర్రగుంట్ల : గతంలో వేసవి వస్తే పిల్లలు పల్లెలకు వెళ్లడం, ఇంట్లో టీవీలు, ఆటలకు పరిమితం అయ్యేవారు. గతకొన్నేళ్లుగా వారిలో మార్పు వచ్చింది. సెలవుల్లో కొత్త విషయాలు నేర్చుకోవడానికి ఆసక్తి చూపుతున్నారు. తల్లిదండ్రులు సైతం తమ బిడ్డలు కొత్త విషయాలు నేర్చుకునేలా ప్రోత్సహిస్తున్నారు. ఈ నేపథ్యంలో ప్రస్తుతం గ్రంథాలయాల్లో కొనసాగుతున్న వేసవి విజ్ఞాన శిబిరాలకు విద్యార్థినీ విద్యార్థులు తరలుతున్నారు. స్థానిక శాఖ గ్రంథాలయంలో బుధవారం స్టోరీ రీడింగ్ జరిగింది. 18 మంది విద్యార్థినీ విద్యార్థులు హాజరుకాగా గ్రంథాలయ నిర్వాహకురాలు ఉమాదేవి, పాఠకులు పాల్గొన్నారు.

# కూటమి విజయం చారిత్రాత్మకం

## రాష్ట్రాన్ని గాడిలో పెట్టేందుకు కృషి చేస్తాం : చమర్తి

విశాలాంధ్ర-రాజంపేట : టిడిపి, జనసేన, బిజెపి కూటమి విజయం చారిత్రాత్మకమని టిడిపి రాజంపేట పార్లమెంటు అధ్యక్షులు చమర్తి జగన్మోహన్ రాజు అన్నారు. బుధవారం రాజంపేట టీడీపీ పార్లమెంటు కార్యాలయంలో ఏర్పాటు చేసిన పాత్రికేయుల సమావేశంలో ఆయన మాట్లా డుతూ నాడు కాంగ్రెస్ అధినేత్రి ఇందిరాగాంధీ అహంకారా నికి ఆంధ్రుల ఆత్మగౌరవం అనే నినాదంతో స్వర్గీయ నంద మూరి తారక రామారావు తెలుగుదేశం పార్టీని రాష్ట్రంలో ఎలాగైతే చారిత్రాత్మక విజయాన్ని అందించారో.. అదే బాటలో నేడు వైయస్ జగన్మోహన్ రెడ్డి అహంకార పూరిత, నియంత పాలనకు చరమగీతం పాడుతూ నారా చంద్ర బాబు నాయుడు సారథ్యంలో ఎన్డీఏ కూటమి చారిత్రాత్మక విజయా న్ని అందుతుందని తెలిపారు. ప్రజాస్వామ్య వ్యవస్థలో అహంకార పూరిత రాజకీయాలు మనుగడ సాగించలేవని అన్నారు. ఇందుకు నిదర్శనమే ఈ ఎన్నికల ఫలితాలని తెలిపారు. వైయస్ జగన్మోహన్ రెడ్డి నిరంకుశ వాదం వలన అదుపుతప్పిన రాష్ట్ర పాలనను గాడిలో పెట్టి చంద్రబాబు నాయుడు అధ్యక్షతన రాష్ట్రాన్ని అభివృద్ధి బాటలో నడిపిస్తా మని అన్నారు. తెలుగుదేశం పార్టీ జాతీయ ప్రధాన కార్య దర్శి నారా లోకేష్ బాబు చేపట్టిన యువగళం పాదయాత్ర ప్రభావం ఈ ఎన్నికలలో ప్రధాన పాత్ర పోషించిందని తెలిపారు. తెలుగుదేశం పార్టీ పేరు చెబితే దాడులు, దౌర్జన్యాలు, అక్రమ అరెస్టులుకు పాల్పడు తున్న తరుణంలో మొక్కవోని ధైర్యంతో పార్టీకి అండగా నిలబడిన తెలుగుదేశం పార్టీ కార్యకర్తలకు ధన్యవాదాలు తెలిపారు. చంద్రబాబు అక్రమ అరెస్టు సమయంలో తెలుగుదేశం పార్టీకి, బాబుకు, లోకేష్ కు అండగా నిలబడి ఎన్డీఏ కూటమి ఏర్పాటులో ప్రధాన పాత్ర పోషించి కూటమి అఖండ మెజారిటీకి పాటుపడిన జనసేనాని పవన్ కళ్యాణ్ కు ప్రత్యేకంగా అభినందనలు తెలియజేశారు. ఎన్డీఏ కూటమిలో చంద్రబాబు ప్రధాన పాత్ర పోషించబోతున్నా రని, తద్వారా కేంద్ర ప్రభుత్వం సహకారంతో రాష్ట్రానికి మరిన్ని నిధులు సమకూర్చి రాజధాని ఏర్పాటుతోపాటు రాష్ట్ర సమగ్రాభి వృద్ధికి చంద్రబాబు కృషి చేస్తారని తెలిపారు. రాజంపేట నియోజకవర్గంలో చోటు చేసుకున్న చిన్న చిన్న పొరబాట్లను సరిదిద్దుకొని వచ్చే ఎన్నికలకు నియోజకవర్గాన్ని బలోపేతం చేస్తామని ధీమా వ్యక్తం చేశారు. కూటమి విజయానికి కృషిచేసిన తెలుగుదేశం పార్టీ, జనసేన, బీజేపీ నాయకులు, కార్యకర్తలకు ప్రత్యేక ధన్యవాదాలు తెలియజేశారు.

## చంద్రబాబు ఈవీఎంలు ట్యాంపరింగ్ చేశారు: మాజీ ఎమ్మెల్యే

విశాలాంధ్ర-కడప కార్పొరేషన్ : ఈవీఎంలను ట్యాం పరింగ్ చేసి చంద్రబాబు గెలిచారని కమలాపురం మాజీ ఎమ్మెల్యే పి.రవీంద్రనాథ్.రెడ్డి తెలియజేశారు. బుధవారం నగరంలోని వైసిపి కార్యాలయంలో ఏర్పాటుచేసిన విలేక రుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ సింగపూర్ లో కూర్చొని టెక్నికల్ గా టాంపరింగ్ చేశారు చేశారని తెలిపా రు. బార్కోడ్ల ద్వారా ఇలా చేశారని అనుమానిస్తు న్నామనీ తెలిపారు. త్వరలోనే దీనిపై క్లారిటీ వస్తుంది తెలిపారు. చంద్రబాబు వ్యవస్థలను మేనేజ్ చేసి ఇదంతా చేపించి ఉంటారని తెలిపారు. రాష్ట్రవ్యాప్తంగా ఈ స్కామ్ జరిగింది దీనిపై త్వరలోనే కోర్టుకు వెళ్తాం అని స్పష్టం చేశారు. ఈ ఎన్నికల్లో నాతో పాటు నడిచి వైసిపి పార్టీ గెలుపు కోసం అహర్నిశలు కృషిచేసిన ప్రతి కార్యకర్తకు కృతజ్ఞతలు తెలుపు తున్న అన్నారు. పార్టీ కొరకు పనిచేసిన ప్రతి కార్యకర్త వెంట మేముంటామని భరోసా ఇచ్చారు.

# విద్యారంగ సమస్యలపై ప్రభుత్వం దృష్టి సారించాలి

విశాలాంధ్ర-రాయచోటిటౌన్: రాయచోటి పట్టణంలో విలేకరుల సమావేశంలో ఎస్.ఎఫ్. ఐ జిల్లా కార్య దర్శి నరసింహ సర్వేపల్లి మాట్లాడుతూ నూతన ప్రభుత్వానికి స్వాగతం పలుకుతూ నూతన విద్యా సంవత్సరం ప్రారంభం కాబోతుంది ప్రభుత్వ పాఠశాల భవనాలు మధ్యలోనే ఆగిపో యాయి వాటిని పూర్తిచేయాలని, ప్రభుత్వ పాఠశాలలో చదువుతున్న విద్యార్థులకు సకాలంలో పాఠ్యపుస్తకాలు ఇవ్వాలని ప్రభుత్వ సంక్షేమ హాస్టల్లో శిథిల వ్యవస్థలో ఉన్న హాస్టల్ భవనాలను మరమ్మత్తులు చేయించి వాటి హాస్టల్ అభివృద్ధికి నూతన ప్రభుత్వం కృషి చేయాలని గత ప్రభు త్వంలో ప్రభుత్వ సంక్షేమ హాస్టల్లో మిస్ కాస్మోటిక్ చార్జీలు నేటికీ విడుదల కాలేదు. ఆ శాఖలతో సంప్రదింపులు జరిపి వెంటనే డైట్ బిల్లులు కూడా విడుదల చేయాలని కోరారు. భారత విద్యార్థి ఫెడరేషన్ ఎస్ఎఫ్ఐ నూతన రాష్ట్ర ప్రభుత్వా న్ని కోరారు. ఇంటర్మీడియట్ కళాశాలలో మధ్యాహ్న భోజన పథకాన్ని రద్దు చేశారు. నూతన ప్రభుత్వం మధ్యాహ్న భోజన పథకాన్ని పునర్ ప్రారంభించాలని ప్రభుత్వ జూని యర్ కళాశాలలో చదువుతున్న విద్యార్థులకు పుస్తకాలు ఇవ్వాలని కోరారు. జగన్మోహన్ రెడ్డి ప్రభుత్వం ఐదు సంవ త్సరాల కాలంలో నిరుద్యోగులకు ఎన్నికలలో ఇచ్చిన ఏ ఒక్క వాగ్దానాన్ని నెరవేర్చకపోగా శాంతియుత పోరాటాలు చేస్తున్న విద్యార్థి, యువజన సంఘాలు వారిపై అక్రమ కేసులు అరెస్టులు చేశారని. ఈ ఎన్నికలలో జగన్మోహన్ రెడ్డి ప్రభుత్వాని కాలగర్భంలో కలపడానికి రాష్ట్రంలో ఉన్న నిరుద్యోగులు, ప్రజలు ఏకమై జగన్మోహన్ రెడ్డి ఇంటికి సాగనంపారని తెలిపారు. రాష్ట్రంలో ఖాళీగా ఉన్న 2 లక్షల 36వేల ప్రభుత్వ శాఖలోనే పోస్టులు భర్తీ గాని, మెగా డీఎస్సీ గాని, ప్రతి ఏటా జాబ్ క్యాలెండర్, 117 జీవో పేరుతో పదివేల ఉపాధ్యాయుల పోస్టులు రద్దు చేసిన జగన్మోహన్ రెడ్డి సర్కార్ తెలుగు మీడియం రద్దు చేయడం కారణంగా 15,000 మంది ఉపాధ్యాయుల పోస్టుల రద్దయా అన్నారు. రాష్ట్రంలో ఏకోపాధ్యాయ పాఠశా లలు దాదాపుగా 9000కు పైగా మిగిల్చిన ఘనత గత ప్రభుత్వం చెల్లుసన్నారు. విద్యా విధానంలో వ్యతిరేక విధా నాల కారణంగా నిరుద్యోగులు ప్రజలు వైసీపీ ప్రభుత్వాన్ని వ్యతిరేకంగా బుద్ధి చెప్పారని ఆయన తెలిపారు. కావున గత ప్రభుత్వంలో చేసినటువంటి తప్పులను మరోసారి నూతన ప్రభుత్వం చేయకుండా విద్యా రంగ సమస్యలు ఎప్పటికప్పుడు పరిష్కరించాలని నూతన జాతీయ విద్యా విధానాన్ని వ్యతిరేకించాలని అన్నారు. ఈ సమస్యలన్నింటినీ దుష్టపు సాధించి ముందుకు వెళ్లాలని రాష్ట్ర ప్రభుత్వానికి కోరడం జరిగింది. ఈ విలేకరుల సమావేశంలో నాయకులు మదన్ నరేష్ పాల్గొన్నారు.

## రెడ్ క్రాస్ ఆధ్వర్యంలో ఘనంగా పర్యావరణ దినోత్సవం

విశాలాంధ్ర-కడప : ప్రపంచ పర్యావరణ దినోత్సవం సందర్భంగా కడప నగరం ఎరముక్కపల్లిలోని ఆంధ్ర ప్రగతి గ్రామీణ బ్యాంక్ ఆవరణలో బుధవారం మొక్కలు నాటే కార్యక్రమం జరిగింది. సీనియర్ మేనేజర్ వసంత అధ్యక్షతన జరిగిన ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా ఇండియన్ రెడ్ క్రాస్ సొసైటీ స్పెషల్ ఆఫీసర్ జి.శివ శంకర్ రెడ్డి హాజరై కార్యక్రమాన్ని ప్రారంభిం చారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రస్తుత పరిస్థితు లలో పర్యావరణాన్ని కాపాడుకోవడం ఎంతో ముఖ్యమన్నారు. ప్రతి ఒక్కరూ బాధ్యతగా మొక్కలు నాటాలని, దాంతోపాటు వాటిని సంరక్షించే బాధ్యత కూడా తీసుకోవాలన్నారు. అప్పుడే మనందరం పర్యావరణాన్ని కాపాడుకోవచ్చని, తద్వారా సకాలంలో వర్షాలు పడతాయని అన్నారు. విపత్తులు కూడా సంభవించ కుండా ఉంటాయన్నారు. ఈ కార్యక్రమంలో ఆంధ్ర ప్రగతి గ్రామీణ బ్యాంక్ సీనియర్ మేనేజర్ వసంత, రెడ్ క్రాస్ జిల్లా కోఆర్డినేటర్ సుధాకర్, బ్యాంకు సిబ్బంది పాల్గొన్నారు.

## వీఆర్ఓపై చర్యలు తీసుకోవాలి

విశాలాంధ్ర-కడప కార్పొరేషన్ : ఇందిరానగర్ లో మాకు అలిమిలి రాము, భాగ్యలక్ష్మి ప్రసన్న, లకు కేటాయించిన స్థలం లో మేము ఇల్లులు నిర్మించుకుండగా మామిళ్లపల్లె వీఆర్వో బెల్లం చిన్న వెంకటరమణ ప్రతి విషయం లోనూ మా ఇల్లులను నిర్మించుకోకుండా అడ్డుపడుతూ ఇబ్బందులకు గురి చేస్తున్నారని బీదొల్ల స్వర్ణలత, తాటిగిరి నిర్మల లు ఆవేదన వ్యక్తం చేశారు. బుధవారం వారు మీడియాతో మాట్లాడుతూ కడప నగరం మాసాపేట నందు నివసిస్తున్న మేము చింతకొమ్మదిన్నె మండలం మామిళ్లపల్లి గ్రామం ఇందిరానగర్ లో సర్వేనెంబర్ 731, 732 పైకి 2012 సంవత్సరంలో చికెదిన్నె మండలం తాసిల్దారు మాకు ఇంటి పట్టాలను మంజూరు చేసి ఉన్నారు. ఆ స్థలంలో మేము గోడలు నిర్మించుతుంటే వీఆర్వో మరి కొంత మంది నిర్మాణంలో ఉన్న ఇంటిని కూలగొట్టడం జరిగిందన్నారు. ఈ విషయంపై అధికారులకు తెలపడం జరిగిందన్నారు. అయినా కూడా వారి ఆగడాలు అంతులేకుండా పోయాయని వాపోయారు. కావున మా స్థలంలో ఇల్లులు నిర్మించుకొనుటకు కోర్టును ఆశ్రయించగా మాకు తీర్పు ఇవ్వడం జరిగిందన్నారు. మా స్థలంలో ఇల్లు నిర్మించుకోకుండా అడ్డుపడుతున్న వారిని అధికారులు చర్యలు తీసుకొని మా ఇల్లు నిర్మించుకొనుటకు సహకరించగలరని కోరుచున్నామన్నారు.